ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## పథకం ప్రకారమే ఒంటరి మహిళ హత్య

**ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**వివరాలు వెల్లడించిన ఏసీపీ శంకర్‌రెడ్డి**

దుండిగల్, నవంబర్ 9: దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం దారుణ హత్యకు గురైన ఒంటరి మహిళ స్వాతి కేసు మిస్టరీ వీడింది. తనను రెండో పెండ్లి చేసుకోవాలని, తనతోనే ఉండాలని ఒత్తిడి తీసుకురావడంతోపాటు

➤ మిగతా 2వ పేజిలో..

MONDAY 10TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 220 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 10 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 220 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# బీఆర్ఎస్ వ్యాలిడిటీ అయిపోయింది

- కేసీఆర్ ఓట్లడగలేదేం
- జూబ్లీహిల్స్ ఓటర్లకు ఎందుకు విజ్ఞప్తి చేయలేదు?
- దీన్ని బట్టి కేటీఆర్, హరీశ్‌పై ఆయన ఆలోచనను అర్థం చేసుకోవచ్చు
- ధృతరాష్ట్రుడిలా దుర్మార్గాల్ని భరిస్తున్నరు
- పార్టీ కూలుతుంటే కుమిలిపోతున్నరు
- ఈసారి ఎన్నికలు 2029 జూన్‌లో..
- 2034 వరకూ కాంగ్రెస్సే అధికారంలో..
- రానున్న పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి చేసి చూపిస్తాం
- కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్నీ ఆపలే
- గుజరాత్‌కు గులాముగా కిషన్‌రెడ్డి
- కేటీఆర్‌తో చెడు సావాసాన్ని ఆపాలి
- సెంటిమెంటా? డెవల్‌పమెంటా? జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించుకోవాలి
- కాలేజీలు నిబంధనల ప్రకారం పోదామంటే మేం సిద్ధం
- 'మీట్ ద ప్రెస్'లో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 9 (అక్షరం న్యూస్)



బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ వ్యాలిడిటీ పీరియడ్ అయిపోయిందన్నారు. ఇదేమి తాను రాజకీయ విమర్శ కోసం చెబుతున్నది కాదని, ఒకప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న టీడీపీ ఇప్పుడు ఇక్కడ లేకుండా పోయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌తోనే ఆ పార్టీ పని అయిపోతుందన్నారు. కేసీఆర్‌కు గతమే తప్ప.. భవిష్యత్తు లేదని, ఆ బాధతోనే ఆయన బయటికి రావడంలేదని వ్యాఖ్యానించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆ పార్టీ అభ్యర్థికి ఓటేయాలని నియోజకవర్గ ప్రజలకు ఈనాటి వరకూ కేసీఆర్ విజ్ఞప్తి చేయకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. "బయటికి వచ్చి ప్రచారం చేయడానికి ఆరోగ్య సమస్యలు ఉండవచ్చు. కానీ, పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కూడా విజ్ఞప్తి చేయడంలేదంటే కేటీఆర్, హరీశ్‌రావుపై ఆయనకున్న ఆలోచనేంటో అర్థం చేసుకోవచ్చు" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన కళ్లముందు పార్టీ కూలిపోతుంటే కుమిలిపోతున్నారని, దుఃఖం, ఆవేదనతో కాలక్షేపం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను ప్రత్యర్థిగా కాకుండా సానుభూతితో చూడాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుని మరీ బీజేపీకి అవయవదానం చేసిందని ఆరోపించారు. దాంతో బీజేపీ గెలుచుకున్న 8 సీట్లే మోదీ మూడోసారి ప్రధాని కావడానికి ఉపయోగపడ్డాయన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందంటూ కేసీఆర్ కూతురు

➤ మిగతా 2వ పేజిలో..



## ఉప ఎన్నికకు సర్వం సిద్ధం..

**మూడంచెల బందోబస్తు..**

హైదరాబాద్,నవంబర్9( అక్షరం న్యూస్)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో 4,01,365 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ తెలిపారు. రేపు(సోమవారం) రాత్రి ఈవీఎంలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ స్టేషన్లకు తరలిస్తామని పేర్కొన్నారు. ఈసారి ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 4 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయన్నారు. 139 పోలింగ్ లొకేషన్స్‌లో 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బూత్‌ల దగ్గర మూడంచెల భద్రత ఉంటుందని స్పష్టం చేశారు. 45%ఖీూ, 45ూూ% టీమ్స్ నియోజకవర్గంలో పనిచేస్తున్నాయని వెల్లడించారు.పోలింగ్ కేంద్రాల్లో 2,060

➤ మిగతా 2వ పేజిలో..

## రాబోయే పది రోజులు గజగజే!

- రాష్ట్రంలో మరింత పెరగనున్న చలి తీవ్రత
- 11-19 తేదీల్లో పలు జిల్లాల్లో 10 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు
- రాష్ట్ర ప్రణాళిక అభివృద్ధి సంఘం హెచ్చరిక

హైదరాబాద్, నవంబరు 9అక్షరం న్యూస్)



తెలంగాణలో చలిపులి ఇప్పటికే మొదలైంది. రాత్రి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పడిపోతున్నాయి. మూడు నాలుగు రోజుల వ్యవధిలోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు 18-20 డిగ్రీల నుంచి 9-13 డిగ్రీల మధ్యకు చేరుకున్నాయి. అయితే, రాబోయే పది రోజుల్లో చలి తీవ్రత మరింత పెరగబోతుంది. అవును.. నవంబరు 11-19 తేదీల వరకు అనగా రాబోయే పది రోజుల్లో రాష్ట్రంలో చలి తీవ్రత అధికంగా ఉండనుందని తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం ఆదివారం హెచ్చరించింది. ముఖ్యంగా 13-17 తేదీల మధ్య మరింత అధికంగా ఉంటుందని, కొన్ని జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ అంటే పది డిగ్రీల లోపునకు పడిపోనున్నాయని పేర్కొంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హెచ్చరించింది. సోమవారం నుంచి బుధవారం వరకు యెల్లో అలెర్ట్ జారీ చేసింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9-15 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. ముఖ్యంగా

➤ మిగతా 2వ పేజిలో..

## అధికారం శాశ్వతం అనుకున్న వారిని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు

- నేను ఎన్నో సమస్యలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు
- 20 ఏళ్లు బీఆర్ఎసలో పనిచేసిన నన్ను అవమానకరంగా బయటికి పంపారు
- కేసీఆర్ తండ్రిగా పిలిస్తే వెళతా..రాజకీయంగా వెళ్లే పరిస్థితి లేదు
- నేను అవమానాన్ని తట్టుకోలేను
- పాలిటిక్స్ పక్కాగా చేస్తా.. ఆడబిడ్డలు రాజకీయం చేస్తే ఎట్లుంటదో చూపిస్తా
- హరీశ్ బినామీ కంపెనీకి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు
- 1,100 కోట్ల నుంచి 1,700 కోట్లకు అంచనా వ్యయం పెంచేసుకున్నారు
- 'మీట్ ద ప్రెస్'లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత




➤ మిగతా 2వ పేజిలో..

## దేశాన్ని మతప్రాతిపదికన విభజించడమే..

- 'కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్' అంటారా?
- రేవంత్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ మండిపాటు
- ఇదీ కాంగ్రెస్ సంస్కృతి.. అంటూ బిహార్ ఎన్నికల ప్రచారంలో ఆగ్రహం

ఔరంగాబాద్, నవంబరు 9 అక్షరం న్యూస్)



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. 'కాంగ్రెస్ అంటే ముస్లింలు' అని ఆయన అన్నారని, ఇది దేశాన్ని మతప్రాతిపదికన విభజించడమేనని చెప్పారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజైన ఆదివారం ఆయన ఔరంగాబాద్, ససరాంల్లో జరిగిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. 'తెలంగాణ సీఎం చెప్పింది విన్నారా? కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలు అంటే కాంగ్రెస్ అని ఆయన అన్నారు. దీని అర్థం ఏమిటి? మత ప్రాతిపదికన దేశాన్ని విభజించే ఉద్దేశంతోనే ఆయన ఆ వ్యాఖ్య చేశారు. ఇవేమి రాజకీయాలు? ఇదీ కాంగ్రెస్ సంస్కృతి' అని విమర్శించారు. రేవంత్‌రెడ్డి గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా ఆ వ్యాఖ్య చేశారు. ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు మహమ్మద్ అజహరుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడాన్ని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించగా, దానికి సమాధానం ఇచ్చిన రేవంత్ ఆ మాటలు అన్నారు. దాన్నే రాజ్‌నాథ్ సింగ్ బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. కాంగ్రెసవి విభజనపూరిత, బుజ్జగింపు రాజకీయాలని విమర్శించారు. బీజేపీ మాత్రం మానవీయ రాజకీయాలను చేస్తోందని చెప్పారు. ఆర్జేడీ నేత లాలు ప్రసాద్‌ను కూడా ఆయన విమర్శించారు. 'జబ్ తక్ రహేగా సమోసా మే ఆలూ తబ్ తక్ రహేగా బిహార్ మే లాలు' (సమోసాలో ఎంతవరకు బంగాళాదుంప ఉంటుందో అంతవరకు బిహార్‌లో లాలూ ఉంటారు) అంటూ గతంలో లాలు చేసిన వ్యాఖ్యను ప్రస్తావించారు. ఇప్పుడు సమోసాలో ఆలూను అంతగా పెట్టడం లేదని, జీడిపప్పు ఇతర రుచికరమైన పదార్థాలను పెడుతున్నారని అన్నారు. అందువల్ల ఆ మాటకు కాలం చెల్లిందని చెప్పారు. ఎన్‌డీఏ రుచికరమైన సమోసాలను అందిస్తుందని అన్నారు. అధికారంలోకి వస్తే ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామంటూ ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీని తప్పు పట్టారు. ఆయనకు లెక్కలేమైనా తెలుసా? జీతాలకు ఎక్కడ నుంచి డబ్బులు తీసుకొస్తారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పిస్తూ...ఆయనకు నిజంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలపై అంత శ్రద్ధ ఉంటే ప్రతిపక్ష నేత పదవిని ఆయా వర్గాల వారికి అప్పగించాలని డిమాండు చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..



## ప్రచారంలో నయా ట్రెండ్

- స్క్రీన్‌లు, వీడియోలతో బీఆర్ఎస్ రోడ్‌షోలు
- కాంగ్రెస్ మోసాలను ప్రదర్శిస్తూ ప్రచారం
- బైక్ ర్యాలీలు, పాదయాత్రలతో పదేండ్ల అభివృద్ధిపై వివరణలు
- దేశంలోనే తొలిసారి బీఆర్ఎస్ వినూత్న ప్రచారం

హైదరాబాద్,నవంబర్9( అక్షరం న్యూస్)

భారత రాష్ట్ర సమితి ఎన్నికల ప్రచారంలో కొత్త ట్రెండ్ సృష్టించింది. ప్రచార పర్వానికి నూతన హంగులు తీసుకొచ్చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేదికగా వినూత్న ప్రచార పంథాకు శ్రీకారం చుట్టింది. అధికార కాంగ్రెస్ రెండేండ్లుగా తెలంగాణ ప్రజలకు చేసిన మోసాలను కండ్లకు కట్టినట్లు చూపింది. ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట అన్ని వర్గాలను వంచించిన తీరును ప్రచారంలో ప్రజలకు వివరించింది. రోడ్‌షోలకు కొత్త రూపు తీసుకొచ్చింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేపట్టిన రోడ్‌షోల కార్నర్ మీటింగ్‌ల్లో స్క్రీన్‌లను ఏర్పాటు చేసి కాంగ్రెస్ మోసాలను వీడియోల రూపంలో ప్రజలకు వివరించింది. ఈ తరహా ప్రచారం దేశంలోనే తొలిసారిగా నమోదై

➤ మిగతా 2వ పేజిలో..

# బీఆర్ఎస్ వ్యాలిడిటీ అయిపోయింది

➢ మొదటి పేజీ తరువాయి

కవితే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు.

### సీబీఐ కాళ్లకు బంధం వేసిందెవరు?

కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడిచినా ఇంతవరకు విచారణ ప్రారంభం కాలేదని, సీబీఐ కాళ్లకు బంధం వేస్తున్నది ఎవరని ప్రశ్నించారు. అలాగే ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ అరెస్టుకూ గవర్నర్ నుంచి అనుమతి రాలేదన్నారు. సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ అవమానించారని ఆరోపించారు. మహిళలకు రక్షణ కల్పించలేని కేటీఆర్.. ప్రజల అభిమానం ఎలా చూరగొంటారని ప్రశ్నించారు. కేసీఆర్ ధృతరాష్ట్రుడిలాగా పిల్లల దుర్మార్గాలను భరిస్తున్నారని వ్యాఖ్యానించారు. తనది కార్యకర్త మనస్తత్వమని, హుజూరాబాద్, హుజూర్‌నగర్, సాగర్, మునుగోడు ఉప ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ కంటే ఎక్కువగా ప్రచారం చేశానని తెలిపారు. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, దీనిని రాసిపెట్టుకోవచ్చని ప్రకటించారు. రాబోయేవి జమిలి ఎన్నికలు అని, 2028 డిసెంబరుకు బదులుగా.. 2029 జూన్‌లో జరుగుతాయని అన్నారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే విజయం సాధించి 2034 జూన్ వరకూ అధికారంలో కొనసాగుతుందని జోస్యం చెప్పారు. ఈ పదేళ్లలో.. వందేళ్ల అభివృద్ధి చేస్తామన్నారు.

### చరిత్ర కేసీఆర్ చెరిపేస్తే చెరగదు..

2004 నుంచి 2014 వరకు కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. రైతుల సంక్షేమం కోసం కృషి చేసిందని సీఎం రేవంత్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి గోదావరి నీళ్లు రావడానికి సీఎల్పీ నేతగా పీజేఆర్ నడిపిన పోరాటమే కారణమన్నారు. ఐటీ, ఫార్మా, నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్ మారిందంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యేక పాలసీల వల్లనేనని పేర్కొన్నారు. జంటనగరాలకు నిరంతర విద్యుత్తు ఇవ్వాలని విధాన పరమైన నిర్ణయం తీసుకోవడంతో దిగ్గజ ఐటీ సంస్థలు తరలి వచ్చాయన్నారు. దేశానికి సరఫరా అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్నవేనని చెప్పారు. పదేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రణాళికలు, విధానపరమైన నిర్ణయాల కారణంగా వచ్చిన ప్రపంచ దిగ్గజ సంస్థలు.. హైదరాబాద్‌కు గ్రోత్ ఇంజన్లుగా మారాయన్నారు. తెలంగాణలో 65 శాతం ఆదాయం హైదరాబాద్ నగరం నుంచే వస్తోందని వెల్లడించారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాలెన్స్ చేసిందన్నారు. ఈ చరిత్ర కేసీఆర్ చెరిపేస్తే చెరిగేది కాదన్నారు. ఆనాటి పదేళ్ల కాంగ్రెస్ పాలన, ఆ తర్వాత కేసీఆర్ పదేళ్ల పాలనతో పోల్చి చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### గుజరాత్‌కు గులాం.. కిషన్‌రెడ్డి!

సబర్మతీ, గంగా, యుమునా రివర్ ఫ్రంట్‌లను అద్భుతమంటూ ఓవైపు బీజేపీ ప్రచారం చేసుకుంటుంటే.. మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. ఇక్కడి పెట్టుబడులు గుజరాత్‌కు తరలి పోవాలన్నదే కిషన్‌రెడ్డి ప్రణాళిక అని, ఆయన గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు వచ్చిన సెమీకండక్టర్లు, పెట్టుబడులను ప్రధాని కార్యాలయం నుంచే బెదిరించి గుజరాత్‌కు పట్టుకుపోతే కిషన్‌రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నా రు. ఆయన తనపై ఒంటి కాలిమీద లేస్తే ఏమొస్తుందని, చేతనైతే ప్రధాని మోదీ వద్దకు వెళ్లి నిలదీయాలని అన్నారు. లేదంటే మోదీ కాళ్లు పట్టుకుని కొన్ని ప్రాజెక్టులను తెలంగాణకు వదిలేయాలంటూ కోరాలన్నారు. కేటీఆర్‌తో చెడు సావాసాన్ని కిషన్‌రెడ్డి వదులుకోవాలని సూచించారు. బ్యాడ్ బ్రదర్స్ కేటీఆర్, కిషన్‌రెడ్డి అడ్డుకోని అంశాల్లో కేంద్రం ప్రభుత్వం తన వంతు సహకారం అందిస్తోందని ఒక ప్రశ్నకు సమాధానంగా సీఎం చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి, బీజేపీ డిపాజిట్లు జప్తు కావడం ఖాయమన్నారు. బీఆర్ఎసను వ్యతిరేకించే ఏ ఎంపీనీ కిషన్‌రెడ్డి ప్రచారానికి రానివ్వడంలేదని ఆరోపించారు.

### డ్రగ్ కల్చర్ ఎవరిదో ఆలోచించండి

ఎవరిది పబ్ కల్చర్, ఎవరిది డ్రగ్ కల్చర్, గల్లీ గల్లీల్లో గంజాయి, డ్రగ్స్‌కు కారణం ఎవరు అన్నది జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించాలని సీఎం రేవంత్ సూచించారు. వచ్చే పదేళ్లూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తుందని చెప్పారు. నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమపై ఉందన్నారు. సెంటిమెంటా? డెవలప్‌మెంటా? అన్నది జూబ్లీహిల్స్ ప్రజలే తేల్చుకోవాలన్నారు. ఆర్కిటెక్చర్ చదువుకున్న యువకుడిని రౌడీ అనడం బీఆర్ఎస్ ఆలోచనా ధోరణికి అద్దం పడుతుందని మండిపడ్డారు. "మా నాన్నను చూపించి నన్ను రౌడీ అంటున్నరు. పాస్‌పోర్టు బ్రోకర్ కొడుకును ఏమనాలి? అని నవీన్ యాదవ్ అందుకే ప్రశ్నించారు" అని రేవంత్ అన్నారు.

### కేసీఆర్ ప్రారంభించిన ఏ పథకాన్నీ ఆపలేదు..

బీఆర్ఎస్ హయాంలో కొత్తగా ఒక్క యూనివర్సిటీ కూడా తేలేదని, కనీసం వీసీలను కూడా నియమించలేదని సీఎం రేవంత్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేలకు పైగా స్కూళ్లను మూసేశారని, రైతులకు వ్యవసాయాన్ని, మహిళలకు రాజ్యాధికారాన్ని దూరం చేశారని ఆరోపించారు. కొత్తగా ఆస్పత్రులనూ నిర్మించలేదన్నారు. కేసీఆర్ హయాంలో నగరంలో చేపట్టిన ఏ ఒక్క ప్రాజెక్టయినా పూర్తయిందా? అని ప్రశ్నించారు. తన రెండేళ్ల ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా ఆర్టీసీని లాభాల బాట పట్టించామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, రూ.3 వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రిని, వందెకరాల్లో హైకోర్టునూ నిర్మిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్నబియ్యం ఇస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.21 వేల కోట్ల రుణమాఫీ అమలు చేశామన్నారు. కేసీఆర్ ప్రారంభించిన ఏ ఒక్క పథకాన్నీ ఆపకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ఏడాదిన్నరలో రాష్ట్రానికి 3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్ నగరానికి 20 టీఎంసీల గోదావరి జలాలు తెచ్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బెస్ట్ ఫైనాన్షియల్ పాలసీని తీసుకువస్తామని ప్రకటించారు.

### కాలేజీలు రూల్ ప్రకారం పోదామంటే సిద్ధం: సీఎం రేవంత్

కాలేజీల నిర్వహణలో నిక్కచ్చిగా రూల్ ప్రకారం పోదామంటే తాను వంద శాతం సిద్ధంగా ఉన్నానని యాజమాన్యాలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. యాజమాన్యాలు రూపాయి కూడా డొనేషన్ తీసుకోవద్దని, మెరిట్ లేకుండా సీట్లు ఇవ్వవద్దని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్‌మెంట్, కాలేజీ మేనేజ్‌మెంట్‌లతో నిజనిర్ధారణ కమిటీ వేసి ఒక్కో కాలేజీని పరిశీలించి ప్రక్షాళన చేద్దామన్నారు. ఆయా కాలేజీల్లో నిబంధనల ప్రకారం బోధనా సిబ్బంది, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నాయా, లేదా అని పరిశీలిద్దామన్నారు. కొన్ని కాలేజీలైతే ఆయా కాలేజీల నుంచి వెళ్లిపోయిన విద్యార్థుల పేరుమీద కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ వసూలు చేయడం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అర్బన్ ఇంజనీరింగ్ కాలేజీ అయితే కంప్యూటర్ సైన్స్ వంటి కోర్సులకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు డొనేషన్లు వసూలు చేస్తున్నారని, మెడికల్ కాలేజీల్లోనైతే ఇంకా ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఆయా సీట్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కేవలం రూ.35 వేల చొప్పున మాత్రమేనన్నారు. "డొనేషన్లు లేని డిగ్రీ కాలేజీలకు మొదట చెల్లించి.. డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కాలేజీలకు విడతల వారీగా చెల్లిస్తామంటే.. 'లేదు ఒకేసారి కట్టాలి.. లేకుంటే బంద్ పెడతాం' అంటున్నారు. కాలేజీలు బంద్ పెట్టినా ఆరు నెలల తర్వాత వారి ఫీజు రీయింబర్స్‌మెంట్ వారికి వస్తుంది. విద్యాసంవత్సరం కోల్పోయిన విద్యార్థికి ఎవరు జవాబుదారీ? విద్యను రాజ్యాంగం సేవగానే గుర్తించింది కానీ.. వ్యాపారంగా కాదు. కాలేజీలు బంద్ పెట్టడం వల్ల సమస్యకు పరిష్కారం దొరకదు. పిల్లల కోణంలో ఈ సమస్యను చూడాలి" అని సీఎం రేవంత్ అన్నారు.

# ఉప ఎన్నికకు సర్వం సిద్ధం..

➢ మొదటి పేజీ తరువాయి

మంది సిబ్బంది విధుల్లో ఉండనున్నారని కర్ణన్ పేర్కొన్నారు. ఈ మేరకు 561 కంట్రోల్ యూనిట్లు, 595 వీవీ ప్యాట్లు, 2,394 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పోలింగ్ స్టేషన్స్ నుంచి వెబ్ కాస్టింగ్ లైవ్ స్ట్రీమింగ్ ఉంటుందని చెప్పారు. అలాగే.. పోలింగ్ స్టేషన్స్ వద్ద హెల్ప్ డెస్క్‌లు, మొబైల్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఓటర్లు క్యూ మెయింటెన్ చేయడానికి %చీజజ% వాలంటీర్లు కూడా పని చేయనున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ అంతా.. డ్రోన్ల ద్వారా మానిటరింగ్ చేస్తామని వెల్లడించారు.ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు పంపే అంశంపై %=దీ×%తో చర్చించినట్లు కర్ణన్ తెలిపారు. ఈ మేరకు ఆన్‌లైన్ పేమెంట్స్‌పై %=దీ×% నిఘా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే.. నేటి నుంచి 11వ తేదీ సాయంత్రం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు వెల్లడించారు. ఉపఎన్నిక నేపథ్యంలో ఓటర్లందరూ ముందుకు వచ్చి ఓటు వినియోగించుకోవాలని కర్ణన్ విజ్ఞప్తి చేశారు.అనంతరం జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 65 లొకేషన్స్‌లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పారామిలిటరీ బలగాల బందోబస్తు ఉంటుందన్నారు. అలాగే.. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధన ఉల్లంఘన కేసులు 27 నమోదయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 3 కోట్ల 60 లక్షల నగదు పట్టుకున్నట్లు వెల్లడించారు. 230 మంది రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేసినట్లు సీపీ తఫ్సీర్ ఇక్బాల్ స్పష్టం చేశారు.

# పథకం ప్రకారమే ఒంటరి మహిళ హత్య

**ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**వివరాలు వెల్లడించిన ఏసీపీ శంకర్‌రెడ్డి**




దుండిగల్, నవంబర్ 9: దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం దారుణ హత్యకు గురైన ఒంటరి మహిళ స్వాతి కేసు మిస్టరీ వీడింది. తనను రెండో పెండ్లి చేసుకోవాలని, తనతోనే ఉండాలని ఒత్తిడి తీసుకురావడంతోపాటు

లేకుంటే తనతో గడిపిన న్యూడ్ వీడియోలను బహిర్గతం చేస్తానని బెదిరించడంతో ఆమెతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న బోయ కిషన్ అనే వ్యక్తి బంధువులతో కలిసి, పథకం ప్రకారం స్వాతిని హతమార్చినట్లు వెల్లడైంది. దీంతో పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడంతోపాటు వారి నుండి ఐ10 కారు, మూడు సెల్‌ఫోన్లు, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.ఇందుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ జోన్ ఏసీపీ శంకర్‌రెడ్డి ఆదివారం దుండిగల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన స్వాతి(27) భర్త రమేశ్‌తో విభేదాలు తలెత్తడంతో ఏడాదిన్నర కాలంగా కొడుకులను తీసుకుని దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలోని ఫ్లాట్‌లో కిరాయికి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటి యజమాని, కూకట్‌పల్లి పరిధి, ఎల్లమ్మబండకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కిషన్(43)తో ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది.ఈనేపథ్యంలో తనను రెండో పెండ్లి చేసుకోవాలని, తనతోనే ఉండాలని కిషన్‌పై స్వాతి ఒత్తిడి పెంచింది. లేనిపక్షంలో తనతో గడిపిన న్యూడ్ వీడియోలను బయటపెడుతానని బెదిరించింది. అప్పటికే ఇరువురి మధ్య ఉన్న సంబంధం కిషన్ ఇంట్లో తెలియడంతో గొడవలు జరుగుతుండగా, ఎలాగైన స్వాతి అడ్డు తొలగించుకోవాలని తన మేనల్లుడు, జగద్గిరిగుట్టలో స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి బోయ రాజేశ్(26)తో కలిసి కిషన్ పథకం రచించాడు. తన చేతికి మట్టి అంటకుండా జరగాలని సూచించాడు. ఇందుకు అంగీకరించిన రాజేశ్ తన వద్ద పనిచేసే నదీన్‌దొడ్డి వంశీ(24)తో కలిసి శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో బహదూర్‌పల్లి, గ్రీన్‌హిల్స్ కాలనీలోని స్వాతి ఉంటున్న ఫ్లాట్‌కు వచ్చి ఆమె గొంతుకోసి పరారయ్యారు.

ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం భౌరంపేట్‌లోని కేఎల్‌హెచ్ యూనివర్సిటీ వద్ద కారులో వెళుండగా రాజేశ్, వంశీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఎల్లమ్మబండలోని తన నివాసంలో బోయ కిషన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో నిందితులను ఆదివారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుండి ఐ10 కారు, కత్తితోపాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో బోయ కిషన్ భార్యతోపాటు ఇతర కుటుంబసభ్యుల ప్రమేయంపై విచారణ జరుపుతున్నట్లు ఏసీపీ వెల్లడించారు. నిందితుల్లో బోయ కిషన్, రాజేశ్‌ల స్వస్థలం ఏపీలోని కర్నూల్ కాగా, 30 ఏండ్ల క్రితమే ఎల్లమ్మబండలో స్థిరపడ్డారు. మరో నిందితుడు వంశీ సంగారెడ్డి జిల్లాకు చెందినవాడని ఏసీపీ తెలిపారు. కిషన్‌పై వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 8కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయని వెల్లడించారు. ఈసమావేశంలో దుండిగల్ సీఐ సతీష్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ బాల్‌రెడ్డి, ఎస్ఐలు రామ్మోహన్‌రెడ్డి, సరళ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారం శాశ్వతం అనుకున్న వారిని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు

వరంగల్, నవంబరు 9 అక్షరం న్యూస్)

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. అలా శాశ్వతం అనుకున్నవాళ్లను ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. తాను ఉద్యమ సమయంలో బతుకమ్మ సంబరాల పేరుతో ప్రతీ పల్లె తిరిగానని, కానీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రొటోకాల్ పేరుతో తనను నిజామాబాద్‌కే కట్టడి చేశారని ఆరోపించారు. తనను అకారణంగా బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారని చెప్పారు. ఆదివారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో కవిత మాట్లాడారు. "బీఆర్ఎసలో నేను మంత్రిని కాదు. నా సంతకంతో పనులయ్యే పరిస్థితి లేదు. అయినా నా వద్దకు వచ్చిన వారికి శక్తిని మించి పనులు చేశాను. ఎన్నో సమస్యలు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లాను అయినా ఫలితం లేకుండేది. బీఆర్ఎసలో నాకు ఎవరితోనూ పంచాయితీ లేదు. అయినా కుటుంబం నుంచి నన్ను బయటికి పంపించారు. 20ఏళ్లు బీఆర్ఎసలో పనిచేస్తే.. షోకాజ్ నోటీస్ కూడా ఇవ్వకుండా అవమానకరంగా సస్పెండ్ చేశారు. నేనూ తెలంగాణ బిడ్డనే.. ఆకలినైనా తట్టుకుంటా.. అవమానాన్ని మాత్రం తట్టుకోను. ఇప్పుడు నాకు రాజకీయంగా బీఆర్ఎసతో ఎలాంటి సంబంధం లేదు. కేసీఆర్ వద్దకు కూతురిగా వెళ్తా. రాజకీయంగా వెళ్లే పరిస్థితి లేదు" అని కవిత తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశాక ప్రజల కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నానని.. ఇప్పుడే రాజకీయం చేయాలనుకోవటం లేదన్నారు. అయితే రాజకీయం చేయడం పక్కా అని.. ఆడబిడ్డలు రాజకీయంచేస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని చెప్పారు. ఎన్నికలకు ఏడాది ముందు తన రాజకీయాలు ఉంటాయని, అప్పటివరకు ప్రజాసమస్యలపైనే పోరాటమని పేర్కొన్నారు.

### హరీశ్‌రావు బినామీ కంపెనీకి..

గత ప్రభుత్వం వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను రూ.1,100కోట్ల అంచనా వ్యయంతో ఓ కంపెనీకి అప్పగించిందని, ఆ బినామీ కంపెనీ అంచనా వ్యయాన్ని రూ.1,700 కోట్లకు పెంచేలా చేసుకుందని కవిత ఆరోపించారు. ఆ బినామీ కంపెనీ హరీశ్‌రావుదేనని అం టున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విజిలెన్స్ విచారణ చేపట్టినా చర్యలు చేపట్టడం లేదేమని ప్రశ్నించారు. మేడారం టెండర్ల విషయం లో ఇద్దరు మంత్రుల పంచాయితీని ప్రజలు వినోదంగా చూశారన్నారు. రిజర్వేషన్లతోనే అవకాశాలు అని కాకుండా అందరికీ సమానంగా అవకాశాలు రావాలని కవిత ఆకాంక్షించారు. రాజకీయ నేపథ్యంలేని మహిళలకు రాజకీయ అవకాశాలు రావాలన్నారు. విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, అప్పుడే కొత్త నాయకత్వం వస్తుందని తెలిపారు.

# ప్రచారంలో నయా ట్రెండ్

➢ మొదటి పేజీ తరువాయి

సరికొత్త రికార్డు సృష్టించింది. బీఆర్ఎస్ ప్రచార తీరు జూబ్లీహిల్స్ ప్రజలపై బలమైన ప్రభావం చూపింది. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి ఓటరునూ బీఆర్ఎస్ పలకరించింది. బీఆర్ఎస్ శ్రేణులు పదేండ్ల కేసీఆర్ పాలన.. రెండేండ్ల కాంగ్రెస్ మోసాలను ఓటర్లకు పూసగుచ్చినట్లు వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే నష్టపోతామని ఓటర్లు అర్థమయ్యేలా తెలియజెప్పారు. రోడ్‌షోలు, బైక్ ర్యాలీలు, పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లకు బీఆర్ఎస్ గెలుపు ప్రాధాన్యాన్ని వివరించారు. బీఆర్ఎస్ ప్రచార తీరును అధికార కాంగ్రెస్ కూడా కాపీ కొట్టాలని ప్రయత్నించినా%ఔ% ఈ తరహాలో ఆకట్టుకోలేక బోల్తా పడింది.

### ఆరు గ్యారెంటీలు.. 420 హామీలపై నిలదీత

బీఆర్ఎస్ ప్రచారంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై నిలదీసింది. కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షోల్లో ప్రత్యేకమైన తెరలను ఏర్పాటు చేసి రెండేండ్ల కాంగ్రెస్ మోసాలను వివరించారు. హైదరాబాద్‌లోని నిరుపేదలపై కాంగ్రెస్ పంపిన బుల్డోజర్లు మిగిల్చిన దారుణాలను కండ్లకు కట్టినట్లు చూపించారు. రేవంత్‌రెడ్డి నియంతృత్వ పాలనపై పేదలు సంధించిన ప్రశ్నలను జూబ్లీహిల్స్ ప్రజలకు చూపించారు. ఆడబిడ్డలకు రెండేండ్ల కాంగ్రెస్ చేసిన నమ్మకద్రోహాలను ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు.

మహిళలకు రూ.2,500 పింఛన్, అమ్మాయిలకు ఉచిత స్కూటీల పథకాలు ఎప్పుడిస్తారంటూ తయారు చేసిన ప్లకార్డులు ఓటర్లను ఆలోచింపజేశాయి. బస్తీల్లోని పలువురు మహిళలు వాటిని ఇండ్ల ముందు ప్రదర్శిస్తూ ఓటు కోసం వస్తున్న కాంగ్రెస్ నేతలను నిలదీశారు. అవ్వాతాతలకు రూ.2వేల పింఛన్లను రూ.4వేలు ఎప్పుడు చేస్తారని, దివ్యాంగుల పింఛన్లను రూ.6వేలకు ఎప్పుడు పెంచుతారని నిలదీసేలా రూపొందించిన ప్రచార అస్త్రాలు జూబ్లీహిల్స్ ఓటర్లు ప్రశ్నించేలా చేస్తున్నాయి. ఓటర్లు కాంగ్రెస్‌పై తిరుగుబాటు చేసేలా బీఆర్ఎస్ ప్రచారం బలమైన ప్రభావం చూపింది. ప్రచారంలో జూబ్లీహిల్స్‌లోని అన్ని వర్గాల ప్రజలను ఇంటింటికీ వెళ్లి పలకరించారు.

# నేటి నుంచి వైన్స్ బంద్.. అమల్లో 144 సెక్షన్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం దుకాణాలను అధికారులు మూసివేశారు. మంగళవారం ఉపఎన్నికకు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఇవాళ్టి(ఆదివారం) నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటల వరకూ వైన్ షాపులు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే.. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉన్నందున ఆ రోజు ఉదయం నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలు బంద్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్సైజ్ చట్టం 1968 సెక్షన్ 20 ప్రకారం అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# రాబోయే పది రోజులు గజగజే!

➢ మొదటి పేజీ తరువాయి

ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 9-10 డిగ్రీల మధ్య నమోదవుతాయని వెల్లడించింది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక, మిగిలిన జిల్లాల్లో 11-15డిగ్రీల మధ్య నమోదు అవుతాయని వెల్లడించింది. అలాగే, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 26-30డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. కాగా, శనివారంరాత్రి ఆదిలాబాద్ జిల్లా అర్లీ(టీ)లో 14.7డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

### మరో తుపాను ముప్పు!

విశాఖపట్నం: పసిఫిక్ మహాసముద్రం నుంచి వచ్చే తేమగాలుల ప్రభావంతో ఈ నెల 19 లేదా 20న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. తర్వాత పశ్చిమంగా పయనించే క్రమంలో ఇది బలపడి తుపానుగా మారుతుందని ఇస్రో వాతావరణ నిపుణుడు వెల్లడించారు. అనంతరం ఇది ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా దిశగా రానుందని అంచనావేశారు. దక్షిణ కోస్తా జిల్లాలపై దీని ప్రభావం ఉంటుందని విశ్లేషించారు. దీని కంటే ముందుగానే శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి.

## లక్ష్మీదేవిపల్లి కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ నవంబర్ 09/అక్షరం న్యూస్ :

కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టి, కార్యకర్తల్లో ధైర్యాన్ని కూడగట్టి, చైతన్యాన్ని నింపి, అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా జనరంజక పాలన అందిస్తున్న సంక్షేమ సారధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు లక్ష్మీదేవిపల్లిమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రుణమాఫీ, పొలం బాట లాంటి మెజారిటీ ప్రజల అవసరాలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని, ప్రజా పాలన ముందుకు తీసుకు వెళ్తున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి తెలంగాణలో గుర్తింపు తెచ్చుకున్నారని, సంక్షేమ పథకాలను గుర్తించిన ప్రజలు మరో 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూణె%శీ%.శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి.గౌస్ పాషా, మాజీ సర్పంచులు బలరాం నాయక్, బండా వెంకటేశ్వర్లు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, అజ్మీర లైలా, పాంచానా పరుపు మహేష్, ఎండి. అఫ్సర్ ఖాన్, కొంపల్లి వీరయ్య, ఉబ్బని రాజు, వజ్రా చందు, పాయం లక్ష్మీనరసు, రావు మధు, ధరావత్ దూబులో, ధరావత్ గణేష్, అంతడుపుల కృష్ణ, కుంజ. సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

- కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో జిఎం కార్యాలయం ఎదుట ధర్నా




150 మస్టర్ల సర్క్యులర్ నీ వెంటనే రద్దు చేయాలీ : మిరియాల రంగయ్యా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 09/అక్షరం న్యూస్ : సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె కు సైతం వెనుకాడబోమని ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా హెచ్చరించారు.

కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట భారీఎత్తున ధర్నా, ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జిఎం కు మెమొరాండం అందచేశారు, అనంతరం ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యా మాట్లాడుతూ... కమిటీల పేరుతో యాజమాన్యం కాలయాపన చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు ఆరు నెలల నుంచి నిర్వహించకపోవడం వలన కార్మికులు అనారోగ్య కారణాల వలన ఉద్యోగం చేయలేక పోవడంతో ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు, సొంత ఇంటి పథకం, మారుపేర్ల సమస్య, పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ కోలిండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలని, అలాగే డిస్మిస్ అయిన ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘంతో చర్చించకుండా విడుదలచేసిన 150 మస్టర్ల సర్క్యులర్ నీ వెంటనే రద్దు చేయాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను వెంటనే నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయ్యి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న కార్మికుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామకప్రత్రాలు ఇవ్వాలని, వీకే కోల్ మైన్ లో పర్మినెంట్ ఉద్యోగాలతోనే బొగ్గు వెలికితీత తియ్యాలనీ డిమాండ్ చేశారు. ఎఐటియుసి నిత్యం కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కులు సాధించడంలో ముందు ఉంటుందని అన్నారు. అదేవిధంగా సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్, సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, క్రిస్టోఫర్, సామల రాము, పిట్ కార్యదర్శిలు, మధుకృష్ణ, కమల్, సుధీర్, సురేందర్, సౌజన్య, సీనియర్ నాయకులు కత్తర్ల రాములు, రాజాలపూడి సాంబమూర్తి, సురేందర్, సురేష్, మింగిన్ రవి, బండి వెంకటరమణ,

కర్రు రమేష్, మెంగన్ రవి, కోటి, మురళి, గుమ్మడి, ఓం ప్రకాశ్, సాయిపవన్, భుక్య రమేష్, బండి వెంకటరమణ, బండారి మల్లయ్య, రాజేశ్వరరావు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

కరీంనగర్/జమ్మికుంట/నవంబర్09/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండలం నాగంపేట గ్రామానికి చెందిన సోమల్లా హరీష్ (28) పురుగుల మందు తాగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగంపేట గ్రామానికి చెందిన హరీష్ బీటెక్ చదువుతుండగా కొన్ని సబ్జెక్టులు ఆగడంతో చదువు మానేసి తన తండ్రి అయిన సోమల్లా సదయ్య తో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడని ఈ మధ్యకాలంలో పడిన వర్షాల కారణంగా తాము సాగు చేసిన పత్తి పంట, వరి పంట నేలపాలై పెట్టుబడిలో కూడా రాక అప్పుల పాలయ్యామని మనస్థాపానికి గురై శనివారం రోజున ఉదయం ఇంట్లో నుండి బయటికి వెళ్లి ఇంటికి రాకపోయేసరికి గ్రామంలో ఎక్కడ వెతికిన కనబడలేదని తన తండ్రి సదయ్య పొలం వద్దకు వెళ్లి చూడగా పొలం వద్ద తన కొడుకు పురుగుల మందు తాగి పడి ఉన్నాడని గమనించి వెంటనే జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా ఆదివారం రోజున మృతిచెందాడని మృతుడి తండ్రి సదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల నందు పనిచేస్తున్న తోటి లెక్చరర్స్ నుండి తనకు రక్షణ కల్పించాలని జమ్మికుంట సిఐ కి ఫిర్యాదు

తనకు ప్రాణహాని ఉందంటూ పోలీస్ స్టేషన్ మెట్ల జూనియర్ లెక్చరర్ జి కవిత.

కరీంనగర్ /జమ్మికుంట/నవంబర్ 09/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గత 15 సంవత్సరాలుగా లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న జి కవిత గత కొన్ని రోజుల నుండి పి.వరుణ్ ఎంపీసీ (ద్వితీయ సంవత్సరం) అను విద్యార్థి తనతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడని,అతనికి కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ ,విద్యార్థి సంఘాల నాయకులు వత్తాసు పలుకుతున్నారని కవిత పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. జమ్మికుంట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు పనిచేస్తున్న కవితతో పవన్ కుమార్ అనే విద్యార్థి దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, కాలేజీకి రెగ్యులర్గా రావాలి. హాజరు శాతం తక్కువగా ఉన్నది అన్నందుకు తన తండ్రి అయినటువంటి రాజుకి సమాచారం ఇస్తే "మావాడు రాడు అయితే ఏం చేస్తావ్ నీకు చేతనైంది చేసుకో" అని మర్యాద లేకుండా మాట్లాడారని కళాశాలలోని కొంతమంది లెక్చరర్స్ అయినా విశ్వనాథ్ రెడ్డి ఫిషరీస్, డి మహేష్ కెమిస్ట్రీ,పి సీమ ఫిజిక్స్, సహాయంతో వారి సలహాలు సూచనలతో గత ఐదు రోజుల నుండి విద్యార్థి సంఘాలతో కాలేజీలోకి వచ్చి, ఎలాంటి పర్మిషన్ లేకుండా క్లాస్ రూమ్ లోకి వచ్చి తన మీద దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారు అని అడిగితే నిన్ను సస్పెండ్ చేయిస్తాం అని నీ అంతు చూస్తాం నిన్ను చంపుతాం అని బెదిరిస్తున్నారన్నారు. నిజాయితీగా నా విధులు నేను నిర్వహిస్తుంటే తోటి లెక్చరర్స్ కూడా తనకు వ్యతిరేకంగ మారి కళాశాలలో చదువుతున్నటువంటి పిల్లలను కూడా తనకు వ్యతిరేకంగా మార్చి కొన్ని సామాజిక మధ్యమాలలో తనకు వ్యతిరేకంగా వార్తలు వచ్చేలా చేశారని, అందుకుగాను జూనియర్ కళాశాల నందు విధులు నిర్వహిస్తున్న కొంతమంది లెక్చరర్స్ విశ్వనాథ్ రెడ్డి, మహేష్ ,సీమ వీరితో తనకు ప్రాణభయం ఉందని కవిత జమ్మికుంట పోలీస్ స్టేషన్ నందు సిఐ రామకృష్ణకు ఫిర్యాదు చేస్తూ తన గోడును వెలగొచ్చుకున్నారు. కావున వారిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కవిత సిఐని కోరారు.

## న్యాయసేవలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 9/ అక్షరంన్యూస్:జాతీయ న్యాయసేవల దినోత్సవంసందర్భంగా హైకోర్టు ఉత్తర్వుల మేరకుఎల్లారెడ్డి కోర్టు మేజిస్ట్రేట్ సుష్మా ఆదేశానుసారం ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎస్సీ సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థులకుజాతీయన్యాయ సే వలపైఅవగాహనకార్యక్రమాన్ని నిర్వహించారుఈకార్యక్రమానికిఎస్సై బొజ్జ మహేష్ అడ్వకేట్ పద్మపండరి హాజరయ్యారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూబాలికలకు చట్టపరమైనహక్కులుమహిళారక్షణ చట్టాలుఉచితన్యాయసహాయంపొందేమార్గాలు హెల్ప్‌లైన్ సేవలగురించివివరించారువిద్యార్థులకుచట్టపరమైనఅవగాహన కల్పి స్తూ మహిళలపై హింస గృహహింస వరకట్నవేధింపులనివారణఫిర్యాదువిధానాల పై సమగ్రమైన సూచనలు అందించారు విద్యార్థులు తమచట్టపరమైన హక్కులపై అ వగాహనతో ముందుకుసాగిఎలాంటి సమస్యలుఎదురైనాభయపడకుండా సంబంధి తఅధికారులనుసంప్రదించాలనిసూచించారుఇటువంటికార్యక్రమాలద్వారా విద్యార్థు ల్లో న్యాయ చైతన్యం పెంపొంది మహిళాశ క్తీకరణకుదోహదపడుతుందనితెలిపారుఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ శారద పిఎల్ వి లింగమయ్య కోర్టుటైపిస్ట్ రాజమోహన్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ సాధ్యం

- ఎల్ఎండి ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 09 (అక్షరం న్యూస్) తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ వద్ద జాతీయ రహదారిపై స్థానిక పోలీసులు ఆదివారం నిఘా నేత్రాలను ఏర్పాటు చేయించారు. ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా గ్రామంలోని వసతి గృహాల యజమానుల సహకారంతో నిఘా నేత్రాలను ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిఘా నేత్రాల ద్వారా ప్రమాదానికి గురైన వాహనాలను తెలుసుకునేందుకు వీలుంటుందని సూచించారు. అల్గునూర్ నుండి రేణికుంట వరకు రోడ్డు ప్రక్కన గల దుకాణాల ముందు రోడ్డు కనిపించే విధంగా నిఘా నేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని దుకాణాదారులను ఎస్సై కోరారు.

## సంఘం సభ్యునికి ఆర్థిక సహాయం అందజేత



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 09 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం అల్గునూరులోని శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘ సభ్యులు సిల్ల భూమయ్య, బత్తిని రవీందర్ ఇటీవల మరణించగా ఆదివారం సంఘ సమావేశం నిర్వహించి మృతుల కుటుంబాలకు బీమా సొమ్మును అందజేశారు. సంఘంలో భూమయ్య జమచేసుకున్న పొదుపుల మొత్తం 1,03,430 రూపాయలను తన భార్య పద్మకు, రవీందర్ జమ చేసుకున్న పొదుపుల మొత్తం 86,669రూపాయలను తన భార్య స్వరూపకు సంఘ అధ్యక్షులు చౌదరి పరుశు రాములు, ఉపాధ్యక్షులు అగునూరి నరేష్ కుమార్ పాలకవర్గ సభ్యుల సమక్షంలో అందజేశారు. పాలకవర్గ సభ్యులు సిరిసిల్ల అంజయ్య, చల్ల లక్ష్మణ్, జాప దేవేందర్, చల్ల శ్రీనివాస్, గంజి సంజీవ్, చిందం మల్లేశం, గుడిపాడి లక్ష్మారెడ్డి, చిందం చంద్రయ్య, తమ్మనవేణి ఓదెలు, సిల్ల పర్శయ్య పొదుపు సొమ్ము అందజేతలో పాల్గొన్నారు.

## పేకాటస్థావరంపై పోలీసుల దాడి నలుగు రు వ్యక్తులు అరెస్టు

- బి 12, 510 నగదుతో పాటు 4 మొబైల్ ఫోన్లు3మోటార్ సైకిళ్ల స్వాధీనం
- ఎస్ ఐ : బొజ్జ మహేష్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్9/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిబ్రాహ్మణపల్లిగ్రామశివారులో పేకాటస్థావ రంపై పోలీసులుదాడిచేసి నలుగురు వ్యక్తు లను అదుపులోకి తీసుకున్నారు ఎల్లారెడ్డి ఎస్ ఐ బొజ్జమహేష్ తెలిపినవివరాల ప్రకా రంతమకుఅందినపక్కాసమాచారంమేరకు ఆదివారం బ్రాహ్మణ పల్లిగ్రామశివారులో పే కాట స్థావరంపైదాడిచేసి నలుగురు వ్యక్తు లను అదుపులోకి తీసుకొని వారిని అరె స్టు చేసికేసు నమోదు చేసినట్లు తెలిపారు వారి వద్ద నుంచి12,510 నగదుతో పాటు4 మొబైల్ ఫోన్లు3 ద్విచక్రవాహనాలనుస్వాధీనంచేసుకున్నామనితెలిపారు పేకాట ఇ తరచట్టవ్యతిరేక కార్యకలాపాలకుపాల్పడితే కఠినచర్యలుతీసుకుంటామనిఈసంద ర్భంగా ఆయన హెచ్చరించారు

## కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం మండల నాయకులు విస్తృత ప్రచారం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 09:

హైద్రాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వెంగళరావునగర్లో మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం. పెర్నే రవి. శాత్రాసి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 9/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని వెంకటాపూర్ గ్రామంలో ఆదివారం వరి కొనుగోలుకేంద్రాన్ని(సబ్ సెంటర్)సొసైటీ అ ధ్యక్షుడుఏగులనర్సింలు ప్రారంభించారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రైతులు పండించినవరి ధాన్యాన్నికొనుగోలు చేయ డానికి పిఏసిఎస్ సిద్ధంగా ఉందనిఅన్నారు రైతులుఎలాంటి ఇబ్బందులులేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించాలనికోరారుఈకార్యక్రమంలోఆయనతోపాటు సిబ్బంది రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు



# గంజాయి వంటి మత్తు బారిన పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు






- తల్లీదండ్రులు తమ పిల్లల కదలికలపై నిత్యం ఒక కంట కనిపెట్టాలి కొత్తగూడెం : డిఎస్పీ రెహమాన్
- చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం 3టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలులి
- కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆవరణలో డ్రగ్స్ పై జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 09/అక్షరం న్యూస్ : తల్లీదండ్రులు తమ పిల్లల కదలికలపై నిత్యం ఒక కంట కనిపెట్టాలనీ కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు చేపడుతున్న" చైతన్యం" డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కొత్తగూడెం 3వ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత వారిచే రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలద్వారా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్ధాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని , తల్లీదండ్రులు తమ పిల్లల కదలికలపై నిత్యం ఒక కంట కనిపెడుతూ వారు చెడు మార్గంలో నడుచుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించేందుకే జిల్లా ఎస్పీ ఆదేశాలతో నెల రోజుల పాటు చైతన్యం పేరుతో అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ రవాణా, వినయోగంపై ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం జిల్లా పోలీస్ కళాజాత వారి చేత హాస్యాస్పదమైన స్కిట్లతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులను అలరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,1టౌన్ సీఐ కరుణాకర్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



కరీంనగర్/జమ్మికుంట/, నవంబర్09/అక్షరం న్యూస్:

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తా లో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు పైడయ్య, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం ఆదేశాల మేరకు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం కమిటీ నిరంతరం కృషి చేసిందన్నారు. అవినీతి, లంచగొండితనం నిర్మూలించేందుకు పోరాడుతున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఉమా శంకర్,హుజరాబాద్ మండల అధ్యక్షులు పల్లె సతీష్, కార్యదర్శి రేగళ్ల వినయ్ చందర్, జమ్మికుంట అధ్యక్షులు నేదురు కుమారస్వామి,ఉపాధ్యక్షులు గోవింద సతీష్, ప్రధాన కార్యదర్శి అక్క పెల్లి నవీన్ కుమార్, దాట్ల దుర్గాప్రసాద్,ఎండి ముస్తఫా, ఇల్లందకుంట అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, వీణవంక అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య, పర్లపల్లి సురేష్, ఆవుల రమేష్, కరుణాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## ఘనంగా కాశీ విశ్వేశ్వర స్వామి అభిషేక మహోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)నవంబరు 09:

కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో లోకకళ్యాణార్థం ఆదివారం జరిగిన కాశి విశ్వేశ్వర స్వామి అభిషేక మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయం ఆవరణలోని ఉసిరి చెట్ల కింద నిర్వహించిన శ్రీసత్యనారయణ స్వామి వ్రతాలు, ప్రత్యేక పూజల కార్యక్రమాలలో వంద జంటల దంపతులు పాల్గొన్నారు. అనంతరం శ్రీరామదాసు భజన మండలి టీఎస్ సేవా సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సిద్ధేశ్వర స్వామి పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. అనంతరం భక్తులకు వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు లగిశెట్టి బిక్షపతి బాలమణి, లగిశెట్టి విజయ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్

- అధికారికంగా ఉత్తర్వు విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యాకూబ్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 09/ అక్షరం న్యూస్ :

నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని పురస్కరించుకొని జాతీయ విద్యాదినోత్సవం మరియు మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఈ నెల 6న ఉత్తర్వులు జారీ చేయటం పట్ల మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడైన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మ దినాన్ని మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహించాలని 2015 లో మైనారిటీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసినప్పటికి, రాష్ట్రంలో ఎక్కడ కూడా మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించకుండా నిర్లక్షం చేసారని, ఇట్టి విషయాన్ని పలుమార్లు ప్రభుత్వం ద్రుష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, దీంతో స్పందించిన మైనార్టీ సంక్షేమ శాఖ గత యేడాది నుండి ఉత్తర్వులు జారీ చేయడము జరుగుతుందని అన్నారు. దీంతో రాష్ట్రం లోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జే.ఐ.హెచ్ ఆధ్వర్యంలో నవంబర్ 21నుండి 30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్

- పొరుగువారీ పట్ల స్నేహపూర్వక వాతావరం సృష్టించుకోవాలి జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు : సాదిక్ అహ్మద్




ఖమ్మం జిల్లా/ జడ్పీసెంటర్ /నవంబర్. 09/అక్షరం న్యూస్

: పొరుగువారీ పట్ల స్నేహపూర్వక వాతావరం సృష్టించుకోవాలి జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం పట్టణంలో అజీజ్ సందులో గల జమాఅతె ఇస్లామీ హింద్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన జరిగిన జమాత్ ఏ ఇస్లామి హింద్ ముఖ్య సభ్యులు మరియు కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిక్ అహ్మద్ మాట్లాడుతూ..... దేశవ్యాప్తంగా నవంబర్ 21-30 వరకు నైబర్స్ రైట్స్ క్యాంపెయిన్ (పొరుగు వారి హక్కులు) నిర్వహిస్తుందన్నారు. ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి కార్యకర్త పొరుగువారి హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలనీ, పొరుగువారు ఒకరితో ఒకరు సంబంధాలను చక్కదిద్దుకోవడానికి మరియు స్నేహపూర్వక మరియు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించుకోవాలనీ, వీధిలో, షాపింగ్ కేంద్రాలలో, ప్రయాణిస్తున్నప్పుడు మరియు వర్చువల్ ప్రపంచంలో పొరుగువారి గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ ఉద్యమంలో పురుషులు మరియు మహిళ కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. జమాఅతె ఇస్లామి హింద్ నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్,సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, నార్త్ అధ్యక్షురాలు హుస్సేన్ బి ,సౌత్ అధ్యక్షురాలు నాజియా తబస్సుం ,వెస్ట్ అధ్యక్షురాలు ఫర్జానా సభ్యులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతం కరపత్రాలు విడుదల చేసిన చైర్మన్ చీకట్ల మొండయ్య



ఓదెల పెద్దపల్లి నవంబర్ 10

(అక్షరం న్యూస్ ) జిల్లాలోని అతి పెద్ద. శైవ పుణ్యక్షేత్రమై అయినటువంటి. ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీకమాసం ఏకాదశి తేదీ 15. 11. 2025. రోజున సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చీకట్ల మొండయ్య ఆలయ ఈవో బి సదయ్యతో పాటు కలిసి ఆదివారం సత్యనారాయణ వ్రతం కరపత్రాలను విడుదల చేశారుఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మన ఓదెల గ్రామంలో హరిహర క్షేత్రంగా విరాజిల్లుతున్న అటువంటి మల్లికార్జున స్వామి దేవస్థానంలో శివకేశవుల అత్యంత ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసంలో మన భాగ్య విశేషం చేత భక్తుల కోరిక మేరకు ఈ సంవత్సరం నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతమును జరిపించడానికి దేవస్థానం చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి నిర్ణయించడం జరిగిందని భక్తులందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకొని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొని భగవత్ అనుగ్రహానికి పాత్రులు కాగలరని కోరారు అదేవిధంగా భక్తులు పూజా కార్యక్రమానికి పాటించవలసిన నియమాలు వ్రతంలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనేవారు అరగంట. ముందుగా రావాలని అదేవిధంగా పూజ సామాగ్రి వ్రతంలో పాల్గొని భక్తులు తమ వెంట తెచ్చుకోవలసిన సామాగ్రి కలశం చెంబు రాగి లేక ఇతడిది అయినా పర్వాలేదు స్టీల్ ప్లేట్లు రెండు. స్టీల్ గిన్నెలు చిన్నవి. ఉద్దరిని చెంచే ఒకటి. కొబ్బరికాయలు 2 కొన్ని విడిపూలు మిగతా వ్రత సామాగ్రి ఆలయం నుండి సమకూర్చబడతాయని తెలిపారు ఈ వ్రతంలో పాల్గొనే జంటలు 500 రూపాయలు రుసుము చెల్లించి ముందుగా రసీదు తీసుకోవాలని కోరారు . సంప్రదించవలసిన నెంబర్లు. చీకట్ల మొండయ్య చైర్మన్ మొబైల్ నెంబర్ 9849 77 8526

ఎ. నరసింహా ఆచార్య

99 082 88 243

ఎం భూమయ్య రికార్డు అసిస్టెంట్

96521 36 364 కు సంప్రదించి 500 రూపాయలు చెల్లించి రసీదు పొందవలసిందిగా చైర్మన్ చీకట్లో ముండయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ ముదసాని కుమారస్వామి ధర్మకర్తలు ఉప్పల శ్రావణ్ కుమార్ తో పాటు ఒగ్గు పూజారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 10 (అక్షరం న్యూస్) పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన పురస్కరించుకొని గూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్ల రాము ముదిరాజ్ తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు శనివారం సాయంత్రం గ్రామ నడిబొట్టున గ్రామ ప్రజల. ముంగిట ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా చిట్ల రాము ముదిరాజ్ మాట్లాడుతూ నా రాజకీయ గురువు ప్రజా బాంధవుడు అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాట తప్పని మడమ తిప్పని నేత ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జన్మదిన పురస్కరించుకొని కేకు కట్ చేసి అన్నదానం కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే విజయ రమణారావు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు అనేక సేవలు అందించి ప్రతి గ్రామం అభివృద్ధి వైపు నడిపిస్తున్న మా ఎమ్మెల్యే కలకాలం అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి హాజరయ్యారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ జిల్లా డైరెక్టర్ ప్రభాకర్ . ప్రశాంత్. కిషన్ అభిలాష్ .కాముని శ్రీనివాస్ ఎండి బాష్మియా భువనగిరి రాజయ్య సదయ్య తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వరల్డ్‌కప్ స్టార్ తండ్రికి పోలీస్ జాబ్..

**ఎందుకో తెలుసా..!**



వన్డే ప్రపంచ కప్‌లో భారత యువ పేసర్ క్రాంతి గౌడ్ రాణించిన తీరు అమోఘం. సీనియర్ రేణుకా సింగ్‌తో కలిసి కొత్త బంతితో నిప్పులు చెరిగిన క్రాంతి.. జట్టు విజయంలో కీలకంగా మారింది. విశ్వ విజేతగా నిలిచిన ఆమె తమ కుటుంబంలో పండుగ తీసుకొచ్చింది. అవును.. కొన్నేళ్ల క్రితం సస్పెండ్ అయిన ఆమె తండ్రి మున్నా సింగ్ గౌడ్ మళ్లీ ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చింది. దాంతో.. కూతురి వరల్డ్ కప్ ప్రదర్శనకు బహుమతిగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకుంది.

వరల్డ్ కప్ ఛాంపియన్‌గా స్వరాష్ట్రం మధ్యప్రదేశ్‌లో అడుగుపెట్టిన క్రాంతి గౌడ్‌కు అపూర్వ స్వాగతం లభించింది. భోపాల్‌లోని తన నివాసంలో ఆదివారం ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ (%వీశీష్ట్ఖుఅ ్ఖఞ్ఖజ%) యువ పేసర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆమె తల్లిదండ్రులు, కోచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం క్రాంతిని ప్రశంసించారు. అంతేకాదు రాష్ట్ర ప్రతిష్టను ఇనుమడింపజేసిన క్రాంతికి ఆయన గుడ్‌న్యూస్ చెప్పారు. గతంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేసి.. సస్పెండ్ అయిన ఆమె తండ్రి మున్నా సింగ్‌ను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. దాంతో.. క్రాంతి కుటుంబం ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసింది.





# మూడేళ్లకే నాన్న దూరం.. అమ్మ పడిన కష్టాలను వర్ణించలేను..!

ప్రపంచ కప్ ఛాంపియన్లుగా చరిత్ర సృష్టించిన భారత క్రికెటర్లకు స్వరాష్ట్రంలో ఘన స్వాగతం లభిస్తోంది. విశ్వ విజేతగా నిలిచి దేశంతో పాటు రాష్ట్రాన్ని గర్వపడేలా చేసినందుకు వారికి నీరాజనాలు పడుతున్నారు జనం. అంతేకాదు సన్మానాలు, సత్కారాలతో బిజీగా గడిపేస్తున్నారు వరల్డ్ కప్ స్టార్స్. పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్(%=వఅబన్ఖ ాఱఅస్త్రష్ట్ర ఎష్ట్ఖఎబతీ%)కు హిమాచల్ ప్రదేశ్‌లో అపూర్వ స్వాగతం లభించింది. ప్రపంచ కప్ విజయోత్సాహంలో ఉన్న ఆమె స్థానికంగా ఉన్న హతేశ్వరీ మాత ఆలయా (%ఎఫ్‌వంష్ట్రఖ్ఖతీఱ వీఱ్ఖ ఎవఎజూశ్రీవ%)న్ని దర్శించింది. ఈ సందర్భంగా అక్కడి అధికారులు, గ్రామస్థులు ఆదివారం రేణుకను తమ సాంప్రదాయ పద్ధతిలో సన్మానించారు.

వరల్డ్ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన రేణుకా సింగ్ హతేశ్వరీ మాత దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడింది. ఈ సందర్భంగా ఆమె తన తల్లి పడిన కష్టాలను గుర్తు చేసుకుంది. క్రికెటర్‌గా రాణించడంలో తనకు ఎంతో అండగా నిలిచిన ప్రతిఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపింది. 'నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చేందుకు మా అమ్మ సునీత పడిన కష్టాలు చాలానే. ఆమె ఎదుర్కొన్న ఇబ్బందులను చెప్పేందుకు మాటలు రావడం లేదు.

# ఎస్ఎస్ఎంబీ 29 మహేష్ బాబు రాజమౌళి కాంబో నుంచి వరుస సర్‌ప్రైజ్‌లు..

**త్వరలో స్టార్ హీరోయిన్ లుక్ రిలీజ్**



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా (SSMB 29) గురించి ఇప్పటికే సినీ ప్రపంచం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇండియన్ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేని స్థాయిలో, హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సూపర్ స్కేల్ విజువల్స్, అడ్వెంచర్ థీమ్, ఇంటర్నేషనల్ టెక్నికల్ టీమ్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించారు. ప్రతి ఫ్రేమ్ హాలీవుడ్ స్థాయిలో ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారని సమాచారం.

ఈ సినిమా టైటిల్, మహేష్ బాబు లుక్, టీజర్‌లను నవంబర్ 15న విడుదల చేయనున్నారు. ఇందుకోసం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ ఈవెంట్‌ను జియో సినిమా, హాట్‌స్టార్ ప్లాట్‌ఫార్మ్‌లలో లైవ్‌గా ప్రసారం చేయనున్నారు. దీంతో దేశవ్యాప్తంగా సినీప్రియులందరూ ఈ ఈవెంట్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. రాజమౌళి ఇప్పటికే అభిమానులకు ఒక సూపర్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్న పృధ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. "కుంభ" అనే అంగవైకల్యం కలిగిన వ్యక్తిగా ఆయన లుక్ రోబోటిక్ వీల్‌చెయిర్‌లో కూర్చున్న శైలిలో ఉండి, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ లుక్ చూసి ఫ్యాన్స్ "ఇది రాజమౌళి విజన్‌కి నిదర్శనం" అని కామెంట్లు చేస్తున్నారు.

ఇక మరో మైండ్‌బ్లోయింగ్ సర్‌ప్రైజ్‌ను కూడా ప్లాన్ చేస్తున్నాడు జక్కన్న. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్‌ను నవంబర్ 11న విడుదల చేయనున్నారు. ఈ అప్డేట్‌ను అదే రోజు అధికారికంగా ప్రకటించి, లుక్‌ను రివీల్ చేయబోతున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. రాజమౌళి సినిమాలు ఆలస్యమైనా, అప్డేట్స్ మాత్రం వరుసగా ఇస్తున్నారని ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "సినిమా ఎప్పుడో రానుందిలే కానీ, జక్కన్న ఇచ్చే సర్‌ప్రైజ్‌లు చాలు ఫుల్ ఫీలింగ్ వస్తోంది!" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి ఎ మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ఈ %ూూవీదీ% 29 సినిమాపై క్రేజ్ రోజు రోజుకి పెరుగుతోంది. ఇక నవంబర్ 11, 15 తేదీలతో ఈ ఫ్యాన్ ఫెస్టివల్ మరింత వేడెక్కనుంది!

# కివీస్‌దే విజయం



నెల్సన్(న్యూజిలాండ్) : వెస్టిండీస్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో న్యూజిలాండ్ ముందంజ వేసింది. ఆదివారం జరిగిన మూడో టీ20లో కివీస్ 9 పరుగుల తేడాతో విండీస్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. మరో రెండు మ్యాచ్‌లు మిగిలున్న సిరీస్‌లో కివీస్ ప్రస్తుతం 2-1 ఆధిక్యంలో కొనసాగుతున్నది. కివీస్ నిర్దేశించిన 178 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 19.5 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. విజయానికి ఆరు బంతుల్లో 12 పరుగులు అవసరమైన దశలో కైల్ జెమీసన్(1/35) మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. తన అద్భుత బౌలింగ్‌తో జెమీసన్ ఐదు బంతుల్లో రెండు పరుగులే ఇచ్చి రొమారియో షెఫర్డ్ వికెట్ తీసి కివీస్‌కు విజయాన్ని అందించాడు. జాకబ్ డఫీ (3/36), ఇష్ సోధి(3/34) మూడేసి వికెట్లు తీశారు. తొలుత డెవాన్ కాన్వె (56) అర్థషెంచరీకి తోడు డారిల్ మిచెల్ (41) రాణించడంతో కివీస్ 20 ఓవర్లలో 177/9 స్కోరు చేసింది. మాథ్యూ ఫోర్డె (2/20), జాసన్ హోల్డర్ (2/31) రెండు వికెట్లు పడగొట్టారు. సోధీకి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

# లక్నోలో రోడ్డు ప్రమాదం..యువ హాకీ ప్లేయర్ దుర్మరణం..!




జాతీయ స్థాయిలో అథ్లెట్‌గా, హాకీ ప్లేయర్‌గా రాణిస్తున్న ఓ యుకెరటం జీవితం అర్ధాంతరంగా ముగిసింది. లక్నోలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో జూలీ యాదవ్(%జీబశ్రీఱవ ్ఖఞ్ఖజ%) అనే 23 ఏళ్ల అమ్మాయి దర్మరణం చెందింది. స్పోర్ట్స్ ఈవెంట్ కోసం స్కూల్‌కు వెళ్లిన ఆమె బండి మీద ఇంటికి వెళ్తుండగా వేగంగా వచ్చిన ఒక ట్రక్కు ఢీకొట్టింది. ఈ సంఘటనలో తను ప్రాణాలు కోల్పోయింది. ఎంతో ఉజ్వల భవిష్యత్తు కలిగిన జూలీ మృతితో ఆమె కుటుంబంలో విషాదం నెలకొంది.

క్రీడల్లో రాణిస్తున్న జూలీ యాదవ్ స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ స్కూల్లో స్పోర్ట్స్ టీచర్‌గా పనిచేస్తోంది. ఇంటర్ స్కూల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం ఆమె తన బండి మీద ఆదివారం స్కూల్‌కు కాస్త ముందుగానే వెళ్లింది. అయితే.. మొబైల్ ఫోన్ ఇంటి వద్దనే మర్చిపోయింది తను. ఫోన్ కోసం ఇంటికి వెళు తుండగా.. గ్యాస్ సిలిండర్లతో కూడిన ట్రక్కు జూలీ బండిని ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ట్రక్కు టైర్ ఆమె మీద నుంచి వెళ్లింది. రక్తమోడుతున్న ఆమెను స్థానికులు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. కానీ, మార్గం మధ్యలోనే తాను చనిపోయిందని వైద్యులు తెలిపారు. జూలీ మరణవార్త తెలియగానే కుటుంబసభ్యులు గుండలవిసేలా రోదించారు. యాక్సిడెంట్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అహ్మదాబాద్‌కే అగ్రపీఠం..

**ఈ రెండు స్టేడియాల్లోనే నాకౌట్ మ్యాచ్‌లు..!**

T20 World Cup 2026 : వచ్చే ఏడాది పురుషుల టీ20 ప్రపంప కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే. మెగా టోర్నీకి సమయం సమీపిస్తున్నందున ఇరుదేశాల్లోని వేదికలను ఖరారు చేస్తోంది అంతర్జాతీయ క్రికెట్ మండలి(%×జజ%). ఫిబ్రవరి 7న విశ్వ క్రీడా సమరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మొత్తం 8 నగరాలను ఎంపిక చేసింది. ఊహించినట్టే అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియానికి తొలి ప్రాధాన్య మిచ్చింది ఐసీసీ. ఆరంభ పోరుతో పాటు ఫైనల్ ఫైట్ కూడా ఇక్కడే జరుగుతుందని చెప్పిన ఐసీసీ ఆదివారం సెమీఫైనల్ స్టేడియాలను సైతం ప్రకటించింది.పొట్టి ప్రపంచ కప్ బెర్తులు ఖరారు కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేస్తోంది ఐసీసీ. మొదటగా వేదికల్ని ఖరారు చేయాలి కాబట్టి.. ఆతిథ్య దేశాలైన భారత్‌లో ఐదు, లంకలోని రెండు నగరాలను ఎంపిక చేసింది ఐసీసీ. అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబై.. శ్రీలంకలో కొలంబో, క్యాండీ సిటీల్లో ప్రపంచ కప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అహ్మదాబాద్‌లోనే మార్చి 8న ఫైనల్ జరుగనుంది. సెమీఫైనల్స్ కోసం ఒకటి కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాలను ఆడించాలని షార్ట్ లిస్ట్ చేశామని ఐసీసీ తెలిపింది. అయితే.. ముంబైలోని వాంఖడే స్టేడియం పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం.



# 417 పరుగుల లక్ష్యం ఉఫ్..

**భారత్ 'ఏ'పై దక్షిణాఫ్రికా 'ఏ' భారీ విజయం**



బెంగళూరు : భారత్ 'ఏ'తో జరిగిన రెండో అనధికారిక టెస్టు పోరులో దక్షిణాఫ్రికా 'ఏ' అద్భుత విజయం సొంతం చేసుకుంది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్ కాస్తా 1-1తో సమమైంది. యువ భారత్ నిర్దేశించిన 417 పరుగుల భారీ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదన కోసం ఓవర్‌నైట్ స్కోరు 25/0తో ఆదివారం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన సఫారీలు..భారత బౌలర్లకు చుక్కలు చూపెట్టారు. పసలేని భారత్ 'ఏ' బౌలింగ్‌ను తుత్తునియలు చేస్తూ ఐదుగురు బ్యాటర్లు అర్ధసెంచరీలతో కదంతొక్కారు. ఓపెనర్లు హెర్మన్(91), సెనోవేన్(77) అర్ధసెంచరీలతో జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని అందించారు.

దక్షిణాఫ్రికాతో త్వరలో జరుగబోయే టెస్టు సిరీస్‌కు సన్నాహకంగా జరిగిన ఈ పోరులో మన బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. ఆకాశ్‌దీప్(1/106), హర్ష్ దూబే(1/111) ధారళంగా పరుగులు సమర్పించుకున్నారు. హెర్మన్ నిష్క్రమణతో తొలి వికెట్‌కు 156 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడగా, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన జుబెర్ హమ్జా(77), తెంబా బవుమా(59), కానర్ ఏస్తర్‌జెన్(52 నాటౌట్) అర్ధసెంచరీలతో అలవోకగా లక్ష్యాన్ని ఛేదించారు. ప్రసిద్ధ్ కృష్ణ(2/49) రెండు వికెట్లు తీయగా, సిరాజ్(1/53) సత్తాచాటలేకపోయాడు. అకెర్‌మన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', జురెల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' దక్కాయి.

# అప్పుడే తిరువీర్ కొత్త సినిమా లాంచ్.. హీరోయిన్‌గా ఐశ్వర్యారాజేశ్

జార్జిరెడ్డి, టక్ జగదీశ్, పరేషాన్ సినిమాలతో తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నాడు తిరువీర్. ఇటీవలే ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు తిరువీర్. కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీ సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్న టాలెంటెడ్ యాక్టర్ తిరువీర్ అప్పుడే కొత్త ప్రాజెక్ట్ కూడా మొదలుపెట్టేశాడు. తిరువీర్ కొత్త సినిమా ఇవాళ హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా మొదలైంది. భరత్ భూషణ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్న ఈ మూవీలో ఐశ్వర్యా రాజేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. ఫన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 19 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రానికి భరత్ మాచిరాజు సంగీతం అందిస్తున్నాడు.

# అకస్మాత్తుగా బరువు తగ్గుతున్నారా నీరసంగా ఉంటుందా అయితే వీటిని తీసుకోండి..!

చాలా మంది అధికంగా బరువు పెరిగేందుకు పలు కారణాలు ఉన్నట్లే కొందరు బరువు తగ్గేందుకు కూడా పలు కారణాలు ఉంటాయి. దీర్ఘకాలికంగా మందులను వాడడం, హైపర్ థైరాయిడ్ సమస్య ఉండడం, లోబీపీ, లో షుగర్, పోషకాహార లోపం వంటి అనేక కారణాల వల్ల కొందరు ఉన్నట్లుండి సడెన్‌గా బరువు తగ్గుతారు. ఈ తేడాను కూడా స్పష్టంగా గమనించవచ్చు. అయితే ఇతర అనారోగ్య సమస్యలు ఏమీ లేకపోతే బరువు తగ్గడం గురించి చింతించాల్సిన పనిలేదు. ఇక బరువు తగ్గుతున్నవారు నీరసం గనక ఉంటే అప్పుడు కచ్చితంగా ఆహారం విషయంలో మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల నీరసం తగ్గడంతోపాటు బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గకుండా అడ్డుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు.



### గింజలు, విత్తనాలు..

రోజూ ఆహారంలో బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పీకన్ నట్స్, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు వంటి వాటిని తీసుకుంటుండాలి. వీటిని గుప్పెడు మోతాదులో నీటిలో నానబెట్టి తినాలి. అన్నింటినీ కలిపి గుప్పెడు మోతాదులో తింటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ గింజలు, విత్తనాలను తినడం వల్ల శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు ప్రోటీన్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి బరువును అదుపులో ఉంచుతాయి. శరీరానికి శక్తిని అందించి నీరసాన్ని తగ్గిస్తాయి. పీనట్ బటర్‌ను ఆహారంలో భాగం చేసుకున్నా ఉపయోగం ఉంటుంది. ఇందులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు శరీరానికి ఎంతో శక్తిని అందించి ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. దీంతో నీరసం తగ్గుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గకుండా అడ్డుకోవచ్చు.

### నూనెలు..

అవకాడోలలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక అవకాడోలను తరచూ తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. ఇవి కూడా శక్తిని అందించి బరువును అదుపులో ఉంచుతాయి. ఆలివ్ ఆయిల్, కొబ్బరినూనె, కనోలా ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే ఉపయోగం ఉంటుంది. బరువును పెంచడంలో, నీరసాన్ని తగ్గించడంలో ఇవి ఎంతగానో పనిచేస్తాయి. అలాగే వారంలో కనీసం 2 నుంచి 3 సార్లు చేపలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు శరీరానికి శక్తిని అందించి నీరసం తగ్గేలా చేస్తాయి. దీంతో ఉత్సాహంగా ఉంటారు. చికెన్, మటన్ వంటి ఆహారాలను తరచూ తింటున్నా ఉపయోగం ఉంటుంది. బరువు తగ్గుతున్నవారు, నీరసంగా ఉన్నవారు ఈ ఆహారాలను తింటుంటే మేలు జరుగుతుంది.

### కోడిగుడ్లు..

బరువు తగ్గుతున్నవారు తీసుకోవాల్సిన ఆహారాల్లో కోడిగుడ్లు కూడా ఒకటి. వీటిని రోజుకు ఒకటి చొప్పున ఉడకబెట్టి తింటుండాలి. కోడిగుడ్లలో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించి ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. బరువు అదుపులో ఉండేలా చూస్తాయి. అలాగే కొవ్వు తీయని ఫుల్ క్రీమ్ పాలను తాగవచ్చు. లేదా గడ్డ పెరుగును రోజూ తినాలి. చీజ్‌ను ఆహారంలో భాగం చేసుకున్నా ఉపయోగం ఉంటుంది. పప్పు దినుసులు, శనగలను తింటుండాలి. ఇవి ప్రోటీన్లను అందిస్తాయి. శరీర బరువు నియంత్రణలో ఉండేలా చూస్తాయి. ఓట్స్, బ్రౌన్ రైస్, ఆలుగడ్డలు, ఖర్జూరాలు, కిస్మిస్, యాప్రికాట్స్, అంజీర్ వంటి ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇవన్నీ శరీరానికి శక్తిని అందిస్తాయి. బరువు పెరిగేందుకు సహాయం చేస్తాయి. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటుంటే అకస్మాత్తుగా బరువు తగ్గడాన్ని నివారించవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# పాదాల వాపులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయా అయితే ఈ చిట్కాలను పాటించండి

పాదాల వాపులు అనేవి సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. గర్భిణీలకు ఈ సమస్య సహజంగానే ఉంటుంది. ఇతరులకు ఈ సమస్య వచ్చేందుకు అనేక అనారోగ్య సమస్యలు కారణం అవుతుంటాయి. శరీరంలో ద్రవాలు అధికంగా చేరడం వల్ల పాదాల వాపులు వస్తాయి. కిడ్నీ సమస్య ఉన్నా, కిడ్నీలు ఫెయిల్ అయినా, దీర్ఘకాలికంగా మందులను వాడుతున్నా, గంటల తరబడి ఒకే చోట కూర్చుని ఉన్నా, డయాబెటిస్ లేదా థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నవారిలో పాదాల వాపులు తరచూ వస్తుంటాయి. అయితే ఇది తీవ్రమైన అనారోగ్య సమస్య కాకపోయినా నిర్లక్ష్యం మాత్రం చేయకూడదు. పాదాల వాపులను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యగా మారే అవకాశం ఉంటుంది. పాదాల వాపులకు సాధారణంగా వైద్యులు మందులను ఇస్తారు. అయితే పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.



### హిమాలయన్ సాల్ట్..

ఒక బకెట్‌లో సగం వరకు గోరు వెచ్చని నీటిని తీసుకుని అందులో కొద్దిగా హిమాలయన్ సాల్ట్ వేసి కలపాలి. అనంతరం ఆ నీళ్లలో కాళ్లను ఉంచాలి. 15 నిమిషాలు ఉన్నాక కాళ్లను తీసేయాలి. ఇలా రోజుకు 2 సార్లు చేయాల్సి ఉంటుంది. దీంతో పాదాల వాపుల నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే ఈ సమస్య నుంచి బయట పడేసేందుకు గాను గ్రేప్ ఫ్రూట్ ఎసెన్షియల్ ఆయిల్ కూడా బాగానే పనిచేస్తుంది. ఒక బకెట్ గోరు వెచ్చని నీళ్లను తీసుకుని అందులో కొన్ని చుక్కల గ్రేప్ ఫ్రూట్ ఎసెన్షియల్ ఆయిల్‌ను వేసి కలపాలి. అనంతరం ఆ నీళ్లలో కాళ్లను ఉంచాలి. 15 నిమిషాలు అయ్యాక కాళ్లను తీసేయాలి. ఇలా రోజుకు ఒకసారి చేయాల్సి ఉంటుంది. ఈ ఆయిల్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కనుక పాదాల వాపులను సులభంగా తగ్గించుకోవచ్చు.

### నిమ్మరసం నీళ్లు..

శరీరంలో లవణాల మోతాదు మరీ అధికంగా ఉన్నా కూడా పాదాల వాపులు వస్తాయి. కనుక లవణాల శాతాన్ని తక్కువ చేసేందుకు యత్నించాలి. ఇందుకు గాను నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. నీళ్లను అధికంగా తాగకపోయినా ఈ సమస్య వస్తుంది. కాబట్టి రోజూ నీళ్లను తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. పాదాల వాపులు తగ్గుతాయి. అలాగే ఈ సమస్య నుంచి బయట పడేందుకు గాను నిమ్మరసం కలిపిన నీళ్లను తాగుతున్నా కూడా ఉపశమనం లభిస్తుంది. రోజూ ఒక గ్లాస్ కీరదోస జ్యూస్‌ను కూడా తాగవచ్చు. దీన్ని తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. పాదాల వాపులు తగ్గిపోతాయి. పాదాల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అలాగే అల్లం నీళ్లను లేదా అల్లం రసాన్ని తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అల్లంలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అన్ని రకాల వాపులు, నొప్పులను తగ్గిస్తాయి. కనుక ఈ సమస్య ఉన్నవారికి అల్లం ఎంతో మేలు చేస్తుంది. రోజూ దీన్ని తీసుకుంటే ఉపయోగం ఉంటుంది.

### పుచ్చకాయలు..


పాదాల వాపులు ఉన్నవారు పుచ్చకాయలను తింటుండాలి. ఇందులో అనేక ఔషధ గుణాలు, పోషక విలువలు ఉంటాయి. పుచ్చకాయలను రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ కాయల్లో సుమారుగా 92 శాతం మేర నీరు ఉంటుంది. అందువల్ల ఈ కాయలను తింటే మూత్రం ధారాళంగా వస్తుంది. దీని వల్ల శరీరంలో అధికంగా ఉండే ద్రవాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. పాదాల వాపులు, నొప్పులు తగ్గుతాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లి ఆరోగ్యంగా ఉంటారు. ఇక పాదాల వాపులను తగ్గించేందుకు గాను ధనియాల నీళ్లు కూడా ఎంతగానో పనిచేస్తాయి. ధనియాలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల ధనియాలను నీటిలో వేసి మరిగించి తాగుతుంటే ఫలితం ఉంటుంది. పాదాల వాపులు, నొప్పులు సులభంగా తగ్గిపోతాయి. ఇలా ఈ చిట్కాలను పాటించడం వల్ల ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.

# మందకొడిగా విశ్వం విస్తరణ!


### డార్క్ ఎనర్జీ క్రమంగా బలహీనపడవచ్చునని అంచనా

న్యూఢిల్లీ: మన విశ్వం అత్యంత వేగంగా విస్తరిస్తున్నదని శాస్త్రవేత్తలు దశాబ్దాలుగా విశ్వసిస్తున్నారు. కానీ అది మందగమనంలో ఉందని తాజా అధ్యయనం వెల్లడించింది. ఇది నిజమని రుజువైతే, కాస్మోస్ (విశ్వ శాస్త్రం) గురించి మన అవగాహన, అంతిమ గతి పూర్తిగా మారిపోతాయి. శాశ్వతంగా విస్తరించడానికి బదులుగా, మన విశ్వం వృద్ధి చెందడం ఆగిపోయి, బిగ్ క్రంచ్ (విశ్వం కుంచించుకుపోవడం) ప్రారంభమవుతుంది. విశ్వం విస్తరణ వేగాన్ని డార్క్ ఎనర్జీ (అంతు బట్టని బలం) లాగుతూ ఉంటుదని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ బలం కూడా రాను రాను బలహీనపడవచ్చునని తాజా అధ్యయనాన్ని నిర్వహించిన పరిశోధకులు విశ్వసిస్తున్నారు.

దక్షిణ కొరియాలోని యోన్సీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ యంగ్-వుక్ లీ ఈ పరిశోధనకు నాయకత్వం వహించారు. విశ్వం నెమ్మదిగా విస్తరించే దశకు ఇప్పటికే చేరుకుందని లీ చెప్పారు. గతంలో విశ్వసించినదాని కన్నా ఎక్కువ వేగంగా డార్క్ ఎనర్జీ మారుతున్నట్లు తమ అధ్యయనం వెల్లడించిందన్నారు.తాము వెల్లడించిన అంశాలు నిజమని తేలితే, డార్క్ ఎనర్జీని గుర్తించిన తర్వాత విశ్వ శాస్త్రం (కాస్మాలజీ)లో భారీ మార్పు జరుగుతుందని చెప్పారు. డార్క్ ఎనర్జీని 27 ఏళ్ల క్రితం కనుగొన్నారని, ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికీ దానిపైనే ఆధారపడుతున్నారని తెలిపారు. ఈ భావన తప్పు అని ఇప్పుడు రుజువైందన్నారు. చొక్కా మొదటి బటన్‌ను తప్పుగా పెట్టుకోవడంతో దీనిని పోల్చారు.



# సైనస్ సమస్య ఉన్నవారు పాటించాల్సిన అద్భుతమైన చిట్కాలు.. ఎంతో రిలీఫ్ లభిస్తుంది



వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు సైనస్ సమస్య ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. సైనస్ ఉంటే విపరీతమైన నొప్పి వస్తుంది. దీని వల్ల తీవ్రమైన అవస్థలను ఎదుర్కొంటారు. సైనస్ సమస్య ఉన్నవారు సహజంగానే వైద్యులు ఇచ్చే మందులను వాడుతారు. యాంటీ బయాటిక్స్‌తోపాటు నొప్పిని, కఫాన్ని తగ్గించే మందులను వాడుతారు. సైనస్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డస్ట్ అలర్జీ, రసాయనాలు లేదా ఇతర పదార్థాల వల్ల సైనస్ వస్తుంది. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ద్రవాలను తాగినప్పుడు కూడా సైనస్‌ను ఎదుర్కొంటారు. ఈ క్రమంలో నాసికా మార్గాలు, శ్వాస నాళాలు వాపులకు గురవుతాయి. దీంతో ఇన్‌ఫెక్షన్ వస్తుంది. గొంతులో, తలలో నొప్పి, ముఖం నొప్పి, ముక్కు, చెవులు, దంతాల్లో నొప్పిగా ఉండడం, జ్వరం, ముఖం వాపులకు గురవడం, ముక్కు దిబ్బడ, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే సైనస్ ఉన్నవారు డాక్టర్ల ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

### పుదీనా ఆకుల నీళ్లు..

సైనస్ ఉన్నవారు చల్లని ద్రవాలను తాగకూడదు. చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముక్కు, చెవులు, తల భాగాలను కవర్ చేసేలా క్యాప్‌లను ధరించాలి. వేపుళ్లు, ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ తినకూడదు. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ ఎక్కువగా క్యారెట్లు, యాపిల్స్, టమాటా, బ్రోకలీ, పాలు, నారింజ, అవకాడో, పనీర్ వంటి ఆహారాల్లో లభిస్తుంది. వీటిని తినడం వల్ల సైనస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే సైనస్ ఉన్నవారు ద్రవాహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. తలనొప్పి, సైనస్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇక సైనస్ సమస్య ఉన్నవారు పుదీనా ఆకుల నీళ్లను ఆవిరి పడుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో బాగా మరుగుతున్న నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులను వేయాలి. అనంతరం దాని నుంచి వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.

### జలనేతి..

సైనస్ ఉన్నవారు వేడి వేడి సూప్‌లను తరచూ తాగుతుండాలి. నాన్ వెజ్ తినేవారు అయితే చికెన్ సూప్ తాగాలి. వెజిటేరియన్లు వెజిటబుల్ సూప్‌ను తాగాలి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ, తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస సరిగ్గా పీల్చుకుంటారు. ఇక సైనస్ ఉన్నవారు జలనేతి అనే ప్రక్రియను అనుసరించాలి. దీని వల్ల సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. జలనేతి అనేది ఒక యోగా ప్రక్రియ. ఇందులో భాగంగా అర లీటరు నీటికి ఒక టీస్పూను సైంధవ లవణం గానీ అయోడిన్ లేని సముద్రపు ఉప్పును గానీ బాగా కలిపి బాగా మరిగించి గోరువెచ్చగా అయిన తరువాత జలనేతి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన పరికరం (జల నేతి పోట్) ను ఉపయోగించి ముక్కులోని ఒక రంధ్రం ద్వారా నీటిని పంపితే ముక్కు మరొక రంధ్రం ద్వారా ఆనీరు బయటకు వచ్చేస్తుంది. దీంతో ముక్కులో ఉండే మలినాలన్నీ బయటకు వస్తాయి. శ్వాస ఇబ్బందులు తొలగిపోతాయి. సైనస్ నుంచి ఉపశమనం పొందుతారు. ముక్కు రెండు రంధ్రాలనూ ఇదే ప్రక్రియలో శుభ్రపరుచుకోవాలి. సాధారణంగా ముక్కు ద్వారా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగినపుడు, ముక్కు దిబ్బడ లేదా ఆస్తమాతో బాధ పడుతున్నప్పుడు, సైనసైటిస్ ఉన్నప్పుడు ఉపశమనం కోసం ఈ యోగా ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రక్రియను సాధన చేయడానికి ముందు గురువు వద్ద సలహాలు, సూచనలను తీసుకోవాలి.

### యాపిల్ సైడర్ వెనిగర్..

ఇక సైనస్ సమస్యను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా ఎంతగానో పనిచేస్తుంది. ఇది మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. సైనస్ నొప్పులను తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను కలిపి తాగాలి. ఇలా రోజుకు ఒకసారి తాగుతుండాలి.

దీని వల్ల సైనస్ నుంచి బయట పడవచ్చు. అల్లంతో తయారు చేసిన కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. లేదా ఒక టీస్పూన్ అల్లం రసం, ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తీసుకోవాలి. ఇది సైనస్ నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. అలాగే కారం, మసాలాలు ఉన్న ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

కనీసం 2 సార్లు ఇలాంటి ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల కఫం అంతా కరిగిపోతుంది. సైనస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది.

# ఘనంగా ప్రముఖ న్యాయవాది ఎం ఏ రజాక్ జన్మదిన వేడుకలు

- పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 09/అక్షరం న్యూస్ : ప్రముఖ సీనియర్ న్యాయవాది ఎం.ఏ.రజాక్ జన్మదినం సందర్భంగా కొత్తగూడెం ఓల్డ్ డిపో సమీపంలోని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్. నయీమ్ ఖురేషి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు అభిమానులు రజాక్ జన్మదిన సందర్భంగా శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ మొందు రాజ మల్లు, డాక్టర్ మద్దెల శివ కుమార్ , సీనియర్ జర్నలిస్ట్ ఎం. ఏ. వహబ్, ఎడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాదిరి, మైనారిటీ నాయకులు షేక్ సమిద్దీన్, ఎండీ షరీఫ్, సైద్ మొయిన్ ,ఇక్బాల్ ఖురేషి, ఎండీ.జమాల్, జుబేద్ ఆలం, ఎండీ యకూబ్ ఖాద్రి, అబ్దుల్లా, ఎండీ హమీద్, ఇర్ఫాన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్‌కు కృతజ్ఞతలు

- శభాష్ ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 9/అక్షరం న్యూస్:- ఎంసిపిఐ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి అక్టోబర్ 31 నాడు మార్కెట్ యార్డ్ ను సందర్శించిన సందర్భం గా స్టేషన్,కేసముద్రం విలేజ్ కేసముద్రం అమినాపురం, సబ్‌స్టేషన్, ధన్నసరి పూర్వగ్రామపంచాయతీల్లో నెలల తరబడి వీధిదీపాలు వెలగడం లేదని చాలాచోట్ల లైట్లు కాలిపోయి చీకట్లోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని గతంలో గ్రామపంచాయతీ కాలంలో లైట్లు కాలిపోతే వెంటనే మార్చేవారని, కానీ మునిసిపాలిటీ అయిన తర్వాత లైట్లు మార్చడంలేదని దీనిపై అడిగితే మునిసిపల్ అధికారులు 'డబ్బులు లేవు', 'లైట్లు లేవు' అని తప్పించుకుంటున్నారు," అని ఇక రోడ్ల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని పలు వీధుల్లో గుంతలు ఏర్పడి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గేట్వాలు లీకై రోడ్లపై నీరు ప్రవహించడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారిందని. మునిసిపాలిటీ ప్రజల నుండి ఇంటిపన్నులు, నల్లాపన్నులు, ఇతర పన్నులు సక్రమంగా వసూలు చేస్తోందని, కానీ ప్రజల ప్రాథమిక అవసరాలను మాత్రం విస్మరిస్తోందని కాబట్టి వెంటనే వీధిదీపాలను సరిచేయాలి, రోడ్లపై గుంతలకు మరమ్మతులు చేయాలి, గేట్వాలు లీకేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని వివిధ సమస్యపై వినతి పత్రం అంద చేసిన ఎంసిపిఐ నాయకుల వినతిని స్వికరించి సత్వారా పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాటు పార్టీ మండల కార్యదర్శి మర్రిపెల్లి మొగిలి జాటోత్ బిచ్చ నాయక్ ఉల్లి ప్రతాప్ లింబా ప్రియాంక మొగిలి నారాయణ తెలియజేసారు.

# వివాహ వేడుకలకు హాజరైన సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్9/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపురాఘవులుఫంక్షన్ హాల్లో ఆదివా రంఎల్లారెడ్డిపట్టణకేంద్రానికిచెందిన మున్సి పల్ ఉద్యోగి సాయిలు కుమారుడి వివాహ వేడుకలకుసొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ హాజరయ్యారుఈ సందర్భంగాఆయన నూ తన వధూవరులను ఆశీర్వదించి వారికి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆ యన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె తిరుపతి పోచయ్య అనిల్ నాయక్ తదిత రులు పాల్గొన్నారు

# గోదావరిఖనిలో కూల్చిన గుడుల వద్ద జనసేన శుద్ధి కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని పట్టణంలో అర్ధరాత్రి సమయంలో హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా గ్రామదేవతలు మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ అమ్మవార్ల గుళ్ల సహా మొత్తం 46 గుళ్ల కూల్చివేయడం పట్ల హిందూ సమాజం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది.

ఈ ఘటన నేపథ్యంలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు రావుల మధు ఆధ్వర్యంలో గుళ్ల వద్ద శుద్ధి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో రామగుండం జనసేన పార్టీ నాయకులు పాల్గొని,రామ్ నగర్ సింగరేణి ఏరియా హాస్పిటల్,జ్యోతి నగర్,భగత్ సింగ్ నగర్ ప్రాంతాల్లో కూల్చిన దేవాలయాల వద్ద శుద్ధి కార్యక్రమం చేపట్టారు.

గోదావరి గంగాజలంతో శుద్ధి చేసి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి స్థానిక పోచమ్మ గుడిలో కూడా అమ్మవార్లకు మొక్కలు చెల్లించి, ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆపదలు కలగకుండా కాపాడమని భక్తి భావంతో ప్రార్థించారు.

ఈ సందర్భంగా రావుల మధు మాట్లాడుతూ ం సనాతన ధర్మం జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్పందించి గుడులను పునర్నిర్మానం చేయాలని మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే స్థానిక మున్సిపల్ కమిషనర్ క్షమాపణ చెప్పాలని అన్నారు"హిందూ ఆరాధనా స్థలాలను కూల్చివేయడం అత్యంత ఘోరమైన చర్య. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఇక సహించము," అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు మంథని శ్రావణ్.వీరమహిళ మంగ .రామగుండం నియోజకవర్గ నాయకులు వడ్లకొండ రవీందర్ గౌడ్, తుంగపెల్లి కుమార్,షంషీర్,మార్క ఆశ్రిత్ గౌడ్,ఎడ్ల లోకేష్,రాంచందర్, తిగుట్లమనోజ్, సాయి,వరుణ్,రాకేష్,వంశీ మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు...

# ఆకనపల్లి గ్రామంలో ఘనంగా ముగిసిన బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం

అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామం ఆదివారం భక్తి పరవశంతో కళకళలాడింది. గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని దాతలు గాదె స్రవంతి – సుధాకర్ దంపతులు నిర్వహించారు.మహోత్సవంలో మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ పాల్గొని పూజా కార్యక్రమాల్లో భాగమయ్యారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ "మన గ్రామ దేవతలు కేవలం భక్తి ప్రతీకలు మాత్రమే కాదు, మన సంస్కృతి, ఆత్మకు ప్రాణం. ప్రతి ఇంటిలో శాంతి, సౌభాగ్యం, సుభిక్షం నెలకొనాలని, ఆకెనపల్లి ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని భూలక్ష్మి అమ్మ ఆశీర్వదించాలి" అని ఆకాంక్షించారు.అలాగే సేవా సమితి లక్ష్యాలను వివరిస్తూ %"భక్తి, సేవ, సామాజిక బాధ్యత ం ఇవే మక్కాన్ సింగ్ సేవా సమితి యొక్క బలం. ప్రతి కార్యక్రమం వెనుక ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయడం మా ధ్యేయం" అని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు, యువకులు, పెద్దలు భక్తి గీతాలతో పాల్గొని, సాంప్రదాయ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చారు. భూలక్ష్మి అమ్మకు పాలు, పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామం మొత్తం దీపాల వెలుగులతో ప్రకాశించింది.

కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు




# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో పాటు రామ్ నారాయణ



జ్యోతి నగర్ ఎంపీటీసీ నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ జూబ్లీహిల్స్ సూపర్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు అయిన ఆదివారం ఎల్లారెడ్డిగూడెం ప్రచారం చేస్తున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ రామగుండం శాసనసభ్యులు మొత్తం సింగ్ ను రామగుండం నుంచి వచ్చిన ఐఎన్టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంగళంపల్లి రామనారాయణ అక్కపాక నరేష్ కలిసి వారితో పాటు ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని వారు అన్నారు. ప్రతి వాడలో గల్లీలో మంచి స్పందన లభిస్తున్నదని రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ప్రచారానికి మంచి స్పందన లభిస్తుందని అన్నారు.



# 2032 నాటికి 149 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్య లక్ష్యంతో ముందుకు ఎన్‌టీపీసీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ ఎన్‌టీపీసీ తన ఉత్పత్తి సామర్థ్య విస్తరణ లక్ష్యాన్ని మరింత పెంచింది. ఇప్పటివరకు 2032 నాటికి 130 గిగావాట్లు (జీడబ్ల్యూ) ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని, ఇప్పుడు 149 గిగావాట్లకు పెంచినట్లు ఒక సీనియర్ అధికారి వెల్లడించారు. అలాగే, 2037 నాటికి ఈ సామర్థ్యాన్ని 244 గిగావాట్లకు పెంచే ప్రణాళిక కూడా సిద్ధమైంది.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాలు పూర్తిచేసుకునే 2047 నాటికి, దేశంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం ఒక్క వ్యక్తికి సగటు విద్యుత్ వినియోగం 1,500 యూనిట్లుగా (కిలోవాట్ గంటలు) ఉండగా, అది 4,680 యూనిట్లకు చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌టీపీసీ తీసుకున్న ఈ సామర్థ్య విస్తరణ ప్రణాళిక అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

శనివారం సాయంత్రం ఎన్‌టీపీసీ స్వర్ణోత్సవ వేడుకలను ఉద్దేశించి సంస్థ చైర్మన్ మరియు నిర్వహణాధికారి (సిఎమ్‌డీ) గుర్దీప్ సింగ్ మాట్లాడుతూ

%"భారతదేశం ప్రతిష్టాత్మక విద్యుత్ ఉత్పత్తి విస్తరణ పథకాలకు అనుగుణంగా, మేము మా లక్ష్యాలను 2032 నాటికి 130 గిగావాట్ల నుండి 149 గిగావాట్లకు, అలాగే 2037 నాటికి 244 గిగావాట్లకు పెంచుకున్నాము," అని తెలిపారు.

## ఫీజు బకాయిల విడుదల కోసం పెద్ద ఎత్తున విద్యార్థులు తల్లిదండ్రులతో త్వరలో విద్యార్థి ఫీజు పోరు దీక్ష

- దిది ఈదునూరి నర్సింగ్‌లి
- లిటిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులులి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలకు పైగా ఫీజు బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చలగాటమాడుతూ.. విద్యార్థిని విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని లితెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదలను నిర్లక్ష్యం చేయడం వలన ఫీజు రియంబర్స్మెంట్ మీదనే ఆధారపడి పనిచేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు కోట్లాది రూపాయల ఫీజు బకాయిలను ఇవ్వకపోవడంతో కళాశాలలోని ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో యాజమాన్యాలు ఉన్న నేపథ్యంలో ఆయా కళాశాలలను బందు చేయడం వలన ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులకు తరచూగా ఆటంకాలు ఏర్పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో ఇప్పటికీ వరకు ఎలాంటి చలనం కూడా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.విద్యారంగా సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి కూడా లేకపోవడం సిగ్గుచేటు, దురదృష్టకరమన్నారు. ఇకనైనా పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడకుండా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాను లేని పక్షంలో టిఆర్ఎస్ డి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులతో .. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఫీజు పోరు దీక్ష కార్యక్రమం తోపాటు రోజు వారిగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఈదునూరి నర్సింగ్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## సిఐటియు జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సిఐటియు జిల్లా మహాసభల కరపత్రం విడుదల , 2025 నవంబర్ 15 16 తేదీల్లో జరిగే సిఐటియు జిల్లా నాలుగో మహాసభలు విజయవంతం చేయాలని ఆదివారం రామగుండం సిఐటియు ఆఫీసులో కరపత్రం విడుదల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఏం రామాచారి మాట్లాడుతూ మహాసభల మొదటిరోజు ర్యాలీ బహిరంగ రెండో రోజు ప్రతినిధుల సభ జరుగుతుంది ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలు సమీక్షించుకుని భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుంది జిల్లాలోని మున్సిపల్ గ్రామపంచాయతీ అంగన్వాడీ ఆశ సింగరేణి ఎంప్లాయిస్ బిల్డింగ్ ఎన్ టి పి సి ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎంప్లాయిస్ యూనియన్,రైల్వే, హమాలి, మిషన్ భగీరథ తదితర రంగాల కార్మికుల సమస్యలపై సమ్మెలు పోరాటాలు నిర్వహించింది సమస్యలు పరిష్కరించింది ఇంకా కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నది అనేక రంగాల్లో ఉద్యోగ భద్రత లేదు కనీస వేతనాలు అమలు కావడం లేదు, ప్రభుత్వాలు వేతనాలు సవరించడం లేదు. కావున కార్మికుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ ఈ మహాసభల్లో పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుంది మహాసభలకు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొనాలని , నిరంతరం సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు జిల్లా నాలుగో మహా సభల జయప్రదానికి ఆర్థిక సహకారాలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో అంతర్గా మండల సీఐటీయూ కన్వీనర్ ఎ నర్సింగరావు రామగుండం బిల్డింగ్ కమిటీ ప్రధాన కార్యదర్శి గుండు కనకయ్య అమాలిరంగం మగ్గిడి ఎల్లయ్య మార్తపోచం కీర్తి వెంకటేష్ అత్రం రమేష్ పి సమ్మయ్య పల్లికొండ శ్రీనివాస్ కునారం సంతోష్ పాల్గొన్నారు

## ఏపీ హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులుగా తక్ద్దీర్ అలీ నియామకం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్

అసోసియేషన్ ఫర్ పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మహమ్మద తక్ధీర్ అలీని నియమించినట్లు ఏ పి హెచ్ ఆర్ సి ఫౌండర్ అండ్ చైర్మన్ నడిమింటి చంద్రకళ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం, పలు సేవా కార్యక్రమాల్లో తక్ధీర్ ముందుండడంతో పాటు, చేస్తున్న సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా తక్దిర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం తనపై మరింత భారం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఏపీ హెచ్ఆర్సీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు పేద, మధ్య తరగతి ప్రజలు, యువత, వయోవృద్ధులు పడుతున్న సమస్యలను ప్రభుత్వం, అధికార, అనధికారుల, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన అసోసియేషన్ ఫౌండర్ చైర్మన్ చంద్రకళా రెడ్డికి, అసోసియేషన్ నేతలు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసిన 46 గుళ్ల కూల్చివేతపై ఆవేదన





జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 9 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలో అర్ధరాత్రి సమయంలో హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా గ్రామదేవతలు మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ అమ్మవార్ల గుళ్లు సహా మొత్తం 46 గుళ్లు కూల్చివేయడం ఈ ఘటన నేపథ్యంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో గుళ్ల వద్ద శుద్ధి కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం బీజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి గారు పాల్గొని, జీఎం కాలని, రామ్‌నగర్, విద్యానగర్,గాంధీనగర్,లెనిన్‌నగర్ ప్రాంతాల్లో కూల్చిన దేవాలయాల వద్ద శుద్ధి కా ం ్ య ( క ్ వ ు ం చేపట్టారు.అమ్మవార్లకు కోడిమొక్కలు చెల్లించి, ఈ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఆపదలు కలగకుండా కాపాడమని భక్తి భావంతో ప్రార్థించారు.ఈ సందర్భంగా సంధ్యారాణి గారు మాట్లాడుతూ ్“హిందూ ఆరాధనా స్థలాలను కూల్చివేయడం అత్యంత ఘోరమైన చర్య. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను ఇక సహించము,” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి,పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్, బండారి శ్యాం కుమార్,బియ్యాల మహేందర్, జక్కన బాలు,జక్కుల ప్రవీణ్,పద్మ,జనగామ శివ రామ్,శివ,అందే రాజ్ కుమార్ చారి, మీస వికాస్,బుంగ మహేష్ మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

- అధ్యక్షులుగా నారబోయిన రమేష్
- ప్రధాన కార్యదర్శిగా మేకల సురేష్



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 9/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో ఆదివారం గత 17 సంవత్సరాల క్రితం 30 మంది సభ్యులు కలిసి ఐక్యతతో నిర్ణయం తీసుకొని 2007 అక్టోబర్ 1న ఏర్పాటు చేసుకున్న శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీని ఎన్నుకుంటున్న సందర్భంగా ఆదివారం శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ నూతన కమిటీ అధ్యక్షునిగా నారబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శిగా మేకల సురేష్,గౌరవ అధ్యక్షులుగా చింతనూరి సతీష్, ఉపాధ్యక్షులుగా డొనికల రాజు, కోశాధికారిగా వెన్ను బిక్షపతి,గౌరవ సలహాదారులుగా కీర్తి రజిని,ఎస్.కె రహమాన్, కార్యవర్గ సభ్యులుగా ఎండి యాకూబ్ పాషా, ఎండి అయూబ్ లను సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి మేకల సురేష్లు మాట్లాడుతూ... గత 17 సంవత్సరాలుగా దినదినాభివృద్ధి చెందుతున్న ఈ వినాయక సంఘం యూత్ అసోసియేషన్ ముందుకు వెళ్లడానికి సంఘం యొక్క అభివృద్ధికి ఇంకా ఎన్నో కార్యక్రమాలను చేపట్టి ఈ సంఘాన్ని అందరికీ ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఉన్నత స్థానంలో ఉంచడానికి కృషి చేస్తూ మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా వినాయక యూత్ అసోసియేషన్ కి ఉంటుందని మా ఎన్నికలకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క సంఘ సభ్యునికి నూతన కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అల్వాల కుమార్,జవ్వాజి బిక్షపతి,మేకల వెంకన్న, సముద్రాల మల్లయ్య, సుదగాని సతీష్,ఎండి మహమ్మద్,బోడ వీరన్న, ఎండి గుంశావలి, అమీర్,సాదిక్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి స్పందిస్తున్న దాతలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-09(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి - బాలకిషన్ ల కుమారుడు విగ్నేష్, అరుదైన వ్యాధితో బాధపడుతు చికిత్స పొందుతూన్న నేపథ్యంలో దాతలు స్పందిస్తూ అండగా ఉంటున్నారు శనివారం “సంస్కరణ ఆర్గనైజేషన్” హైదరాబాద్ వారు స్పందించి, దాతలు (బొందుగుల) పద్మారెడ్డి) కొండాపూర్, వారి సహకారంతో విగ్నేష్ తల్లితండ్రులకు రు 5000 వేల నగదు అందచేశారు ఇలాంటివి మరికొన్ని సేవలు చేయడానికి “సంస్కరణ ఆర్గనైజేషన్” వ్యవస్థాపకురాలు వాణి ముందుంటామని తెలిపారు. కాగా సంస్థకొరకు సహకరించదలచిన వారు 9573671017 నంబర్‌కి సంప్రదించగలరని కోరారు

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -09(అక్షరం న్యూస్ )

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి నర్సిములు మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.. ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు, రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్నిఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ఇవ్వాలని ప్రార్థించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. స్థానిక పీపుల్స్ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా, మండల, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పాదాల వాపులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయా..?

**అయితే ఈ చిట్కాలను పాటించండి..!**

పాదాల వాపులు అనేవి సహజంగానే చాలా మందికి తరచూ వస్తుంటాయి. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. గర్భిణీలకు ఈ సమస్య సహజంగానే ఉంటుంది. ఇతరులకు ఈ సమస్య వచ్చేందుకు అనేక అనారోగ్య సమస్యలు కారణం అవుతుంటాయి. శరీరంలో ద్రవాలు అధికంగా చేరడం వల్ల పాదాల వాపులు వస్తాయి. కిడ్నీ సమస్య ఉన్నా, కిడ్నీలు ఫెయిల్ అయినా, దీర్ఘకాలికంగా మందులను వాడుతున్నా, గంటల తరబడి ఒకే చోట కూర్చుని ఉన్నా, డయాబెటిస్ లేదా థైరాయిడ్ వంటి సమస్యలు ఉన్నవారిలో పాదాల వాపులు తరచూ వస్తుంటాయి. అయితే ఇది తీవ్రమైన అనారోగ్య సమస్య కాకపోయినా నిర్లక్ష్యం మాత్రం చేయకూడదు. పాదాల వాపులను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర అనారోగ్య సమస్యగా మారే అవకాశం ఉంటుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609